www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 08 | వెల : 5.00
Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad
హైదరాబాద్ | సంపుటి :1 | సంచిక : 353 | శనివారం | 1 జూన్ 2024



మెగా టోర్నీకి
**టీమిండియా రెడీ**
నేడు బంగ్లాదేశ్‌తో వార్మప్ పోరు
8 లో..

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడ్డ తెలంగాణ ప్రభుత్వం గత ఆరు నెలల పనితీరును పరిశీలిస్తే.. ప్రజా స్వామ్యయుతంగా ముందుకు సాగుతున్నదనే చెప్పాలి. కలిసి చర్చించడం, ఉమ్మడిగా నిర్ణయాలు తీసుకోవడం ఆహ్వానించదగ్గ పరిణామం. తాజాగా తెలంగాణ గీతాన్ని ఆమోదించే క్రమంలోనూ అఖిల పక్షాన్ని పిలిచి, వారితో చర్చించి, వారు ఆమోదించిన తరవాత గీతాన్ని ఆమోదించారు. తెలంగాణ అవతరణ దినోత్సవాన జూన్ 2న దీని ఆవిష్కరణ జరుగనుంది. ఇలాంటి నిర్ణయాలు మంచి సంప్రాదాయన్ని తెలియ చేస్తాయి.



# ఆర్నెళ్ల ఆదర్శ పాలన

## ప్రజాస్వామ్యయుతంగా ముందుకు
## ప్రతిపక్షాలకు సముచిత గౌరవం

- గత ప్రభుత్వానికి భిన్నంగా నిర్ణయాలు
- తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి బాటలు
- కీలక అంశాలపై కఠిన వైఖరి
- రాష్ట్ర గీతం ఆమోదంలో సంప్రదింపుల తీరు ప్రశంసనీయం
- సీఎం రేవంత్‌పై ప్రజల్లో పెరుగుతున్న విశ్వసనీయత

**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణ ఏర్పడ్డ తొమ్మిదన్నరేళ్ల కేసీఆర్ పాలనలో అఖిలపక్షాలు లేవు. సంప్రదింపులు లేవు. చర్చలు లేవు. ఏద్కెనా ఏకపక్ష నిర్ణయాలు... ఫామ్‌హౌజ్ చర్చలు అన్నచందంగా మారింది. ప్రజాస్వామ్యాన్ని పాతరేసిన కల్వకుంట్ల వారు ఇప్పుడు ప్రజల గురించి మాట్లాడడం ప్రజలు కూడా జీర్ణించుకోలేక పోతున్నారు. అయితే ఎన్నికలు జరగడం.. ఫలితాల్లో ఓ పార్టీ అధికారంలోకి రావడంతో మిగతా ఎన్నికైన వారిని పాలనకు దూరంగా పెట్టడం సరికాదు. వారు కూడా ప్రజలు ఎన్నుకుంటేనే ఎమ్మెల్యేలు, ఎంపీలుగా ఎన్నికయ్యారు. కాబట్టి ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని చర్చించాలి. ప్రజలకు తెలియజేయాలి. ఏకపక్ష నిర్ణయాలు సరికాదని గుర్తించాలి. సీఎం రేవంత్ రెడ్డి సైతం మున్ముందు మరింత పారదర్శకంగా, ప్రజాస్వామ్యయుతంగా నిర్ణయాలు తీసుకుని ఆదర్శ పాలనకు శ్రీకారం చుట్టాలి. దశాబ్ది ఉత్సవాల వేళ అందెశ్రీ గీతాన్ని రాష్ట్ర గీతంగా ఆమోదించడం, అఖిలపక్షంలో చర్చించడం ఆహ్వానించదగ్గ నిర్ణయం. మాజీ సీఎం కేసీఆర్‌ను కూడా ఉత్సవాలకు ఆహ్వానించడం రేవంత్ నాయకత్వంతో పాటు, ఆయన హుందాతనానికి ప్రతీకగా నిలుస్తుంది. ఇక పాలనా పరంగా ఉన్న అనేకానేక సమస్యలను ప్రజా ప్రతినిధుల, క్షేత్రస్థాయి నాయకులతో చర్చించి నిర్ణయాలు తీసుకుని ప్రజలకు మేలు జరిగేలా చేయాలి. ఏయే అంశాలపై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారో వాటిని ముందుకు చర్చించాలి. తెలంగాణ ఏర్పడ్డ తరవాత గత దశాబ్ద కాలం పరిశీలిస్తే సీఎం కేసీఆర్ కీలక నిర్ణయాలు తీసుకుని ప్రజలకు సంబంధం లేకుండా పాలన చేశారు. దీంతో అప్పులు చేసి తెలంగాణను అథఃపాతాళానికి నెట్టారు. దీనిపై మాట్లాడితే.. తెలంగాణ పరువు తీస్తున్నారని కేటీఆర్, హరీశ్ రావు అంటున్నారు. అప్పులు చేసినట్లు చెబితే తప్పెలా అవుతుందో చెప్పాలి. ప్రధానంగా సాగునీటి రంగంలోనూ, విద్యుత్ రంగంలోనూ కీలక నిర్ణయాలు తీసుకు న్నట్లు చెప్పి, ఆయా

మిగతా 2 లో



## నేడు చివరిదశ
# లోక్‌సభ ఎన్నికలు

- ఏడు రాష్ట్రాల్లో 57 స్థానాలకు పోలింగ్
- వారణాసి నుంచి ప్రధాని మోడీ పోటీ
- హిమాచల్ నుంచి నటి కంగనా రనౌత్

2 లో..



# జూన్ 7, 8న ప్రపంచ వరి సదస్సు

- దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్‌లో
- తాజ్‌కృష్ణ హోటల్‌లో నిర్వహణ
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2 లో..



## నాగ్‌పూర్ @ 56 డిగ్రీలు

2 లో..

- దేశవ్యాప్తంగా మండుతున్న ఎండలు
- వడదెబ్బకు ఒక్కరోజే 54 మంది మృతి

## రూ.200 కోట్ల కుచ్చుటోపీ

2 లో..

- కో-ఆపరేటివ్ బ్యాక్ జీఎం నిమ్మగడ్డ వాణిబాల అరెస్టు
- భర్త నేతాజీ, కుమారుడు శ్రీహర్ష సైతం

## విశ్వాసం ఉంటే ఇంట్లోనే ధ్యానం చేయొచ్చు



- బహిరంగంగా ధ్యానంతో ప్రధానం వృథా
- ఈ ఎన్నికల్లో ప్రజలు ఇండియా కూటమి వైపే
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే భరోసా

2 లో..

## గొర్రెల స్కామ్‌లో మరో ఇద్దరి అరెస్టు

- మాజీ ఓఎస్డీ కల్యాణ్, మాజీ సీఈ రాంచందర్
- రూ.2.10 కోట్లు దుర్వినియోగం

**ఖైరతాబాద్, ప్రజానావ:** గొర్రెల పంపిణీ అక్రమాల కేసులో మరో ఇద్దరిని ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. పశుసంవర్ధక శాఖ మాజీ సీఈ రాంచందర్, మాజీ ఓఎస్డీ కల్యాణ్‌ను అరెస్ట్ చేశారు. రూ. 2.10 కోట్ల విలువైన ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో వీరిని శుక్రవారం అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఇప్పటికే పలువురిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.



## విమర్శకులకు అభివృద్దే మా సమాధానం

- దశాబ్ది ఉత్సవాల్లో ప్రగతిని గమనించండి
- విమర్శలు చేసే వాళ్లు ఇతర రాష్ట్రాల్లో అభివృద్ధి చూపాలి
- కాంగ్రెస్, బీజేపీల తీరుపై మండిపడ్డ వేముల

7 లో..





## ప్రజ్వల్ రేవణ్ణ అరెస్టు

- లైంగిక దౌర్జన్యాల కేసులో
- ఏప్రిల్ నుంచి పరారీలోనే
- బెంగళూరు ఎయిర్ పోర్టులో అదుపులోకి

2 లో..



## జూనియర్ కాలేజీలకు ముగిసిన సెలవులు

- నేటి నుంచి తరగతులు ప్రారంభం

2 లో..



## దశాబ్ది వేడుకలకు ముమ్మర ఏర్పాట్లు

- ట్యాంక్‌బండ్, పరేడ్ గ్రౌండ్స్‌లో పనులు
- నేటి సాయంత్రమే ట్యాంక్‌బండ్‌పై ఫుడ్ కోర్టులు
- అధికారులతో కలిసి పరిశీలించిన సీఎస్

7 లో..

## 6.30 తరువాతే ఎగ్జిట్ పోల్స్

- కీలక ఆదేశాలు జారీ చేసిన ఎన్నికల సంఘం

2 లో..

## నేడు చివరిదశ

# లోక్‌సభ ఎన్నికలు

**న్యూఢిల్లీ, మే 31 :** లోక్‌సభ తుదిదశ ఎన్నికలు శనివారం జరుగనున్నాయి. దాదాపు 904 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వారిలో ప్రధాని నరేంద్ర మోడీ కూడా ఉన్నారు. వారణాసి నుంచి ఆయన మూడోసారి పోటీ చేస్తున్నారు. కేంద్ర పాలిత ప్రాంతమైన చండీగఢ్ సహా ఏడు రాష్ట్రాల్లో 57 స్థానాలకు ఈ ఏడో దశ ఎన్నికలు జరుగనున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ మూడో సారి వారణాసి నుంచి పోటీ చేస్తున్నారు. పంజాబ్ లోని మెత్తం 13 స్థానాలకు, హిమాచల్ ప్రదేశ్ లో నాలుగు స్థానాలకు, ఉత్తర్ ప్రదేశ్ లోని 13 నియోజకవర్గాలకు, పశ్చిమ బెంగాల్ లోని తొమ్మిది స్థానాలకు, బీహార్ లోని ఎనిమిది స్థానాలకు, ఒడిశాలోని ఆరు స్థానాలకు, ర%ఖు%ర□ండ్ లోని మూడు సీట్లకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈసారి పోటీలో ఉన్న ప్రముఖులలో కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకుర్, మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ, లాలూ ప్రసాద్ కూతురు మిసా భారతి, నటి కంగనా రనౌత్ ఉన్నారు. ఓట్ల లెక్కింపు జూన్ 4న జరుగనున్నది. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం టెలివిజన్ ఛానల్స్, వార్తా సంస్థలు జూన్ 1న సాయంత్రం 6.30 తర్వాత ఎగ్జిట్ పోల్ డేటాను ప్రదర్శించుకోవచ్చు. దీంతో ఇప్పటికే డేటాతో సిద్దంగా ఉన్న పలు సంస్థలు తమ ఎగ్జిట్ పోల్స్‌ను ప్రదర్శించేందుకు సిద్దంగా ఉన్నాయి.

# ఆరేళ్ల ఆదర్శ పాలన

(మొదటిపేజీ తరువాయి)

రంగాల్లో పెద్ద ఎత్తున అప్పులను చేశారు. ఆర్థిక పరమైన నిర్ణయాల్లో విచ్చలవిడి కారణంగా రాష్ట్రంలో మరిన్ని సమస్యలకు దారితీసింది. ఇప్పుడు అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుదిబండగా మారింది. ఈ సమస్యలపై రేవంత్ ప్రత్యేక దృష్టి సారించాల్సి అవసరం ఉంది. ఇక రైతు రుణమాఫీ అన్నది కూడా నిరంతరాయంగా కొనసాగించడం సరికాదు. రైతులకు కావాల్సింది మాఫీలు కాదు.. పంటలు పండగానే కొనుగోలుచేసి వారు రోడ్డెక్కకుండా చేయగలగాలి. విత్తనాలు, ఎరువుల అందుబాటులో ఉంచాలి. ఏ పొలంలో ఏ పంట వేయాలన్నది క్షేత్రస్థాయిలో వ్యవసాయాధికారుల ద్వారా చెప్పించాలి. అదేపనిగా వరి వేయడం కాకుండా డిమాండ్ ఉన్న పంటలను పండించేలా.. వాటిని కొనుగోలు చేస్తామన్న భరోసాను రైతులకు కలిగించాలి. మార్కెట్ యార్డులు, రైతు సంఘాలను బలోపేతం చేయాలి. కెసిఆర్ హయాంలో రైతుబంధు సమితి నేతలు ఏనాడూ క్షేత్రస్థాయిలోకి వెళ్లి రైతుల సమస్యలపై ఆరా తీయలేదు. అలా కాకుండా రైతులు ఏం కోరుకుంటున్నారో చేయగలగాలి. పత్తివిత్తనాల కోసం ఆదిలాబాద్‌లో రైతులు చేస్తున్న ధర్నాలను సీరియస్‌గా తీసుకుని అక్కడి నేతలు నేరుగా వెళ్లి పరిష్కరించే చొరవ చూపాలి. ఉత్సవ విగ్రహం లాంటి నేతలను పక్కన పెట్టాలి. అలాగే ఉచిత విద్యుత్‌పైనా నియంత్రణ ఉండాలి. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టి విద్యుత్ వినియోగాన్ని అంచనా వేయాలి. అలాగే వ్యవసాయా నికి నిజంగానే ఎంత కరెంట్ అవసరమో అంతే ఉచితంగా ఇవ్వాలి. దుబారాకు కళ్లెం వేయకపోతే దాని ప్రభావం కూడా ఆర్థిక వ్యవస్థపై తీవ్రంగా ఉంటుంది. ఉచిత బస్సులను కూడా తాహతును బట్టి పేద, బడుగు మహిళలకే పరిమితం చేయాలి. జూన్ 2న అవతరణ దశాబ్ది దినోత్సవాలు జరుపుకుంటున్న వేళ కఠిన నిర్ణయాలతో తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి ముందుకు సాగాలి. వివిధ రంగాల్లో గట్టి నిర్ణయాలు తీసుకోవడం ద్వారా తెలంగాణ పురోగమనంలో కీలక అడుగులు వేయాలి. గతంలో జరిగిన తప్పులను సరిదిద్దుకుంటూనే తెలంగాణ ముఖచిత్రం మార్చేలా నిర్ణయాలకు శ్రీకారం చుట్టాలి. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆచరించిన, అనుసరించిన, అవలంబించిన అన్ని విధానాలను సమీక్షించుకుని ముందుకు సాగడం అలవర్చుకోవాలి. సీఎం రేవంత్‌పై ప్రజలు విశ్వాసాన్ని ఉంచినందున.. అందుకు తగ్గట్లుగా హావిరీలను నెరవేర్చే బాధ్యతలను చిత్తశుద్ధితో అమలు చేయాలి. తెలంగాణ కోటి రతనాల వీణగా భాసిల్లా లంటే అందుకు కావలసిన సంకల్పబలాన్ని చాటాలి. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి. ఉచిత విద్యుత్ పథకం మంచిదే అయినా సవిరీక్షించుకుని పక్కాగా అమలు చేయాల్సి ఉంది. ఉచిత విద్యుత్‌కు విఘాతం కలిగించకుండా మీటర్లు పెట్టి విద్యుత్ వాడకాన్ని లెక్కించుకోవడం అన్నది అకౌంటబులిటీని తెలియ చేస్తుంది. ఇదే తరహాలో తెలంగాణలో విరీటర్లు పెట్టి ఏ రైతులకు ఎంత పొలం ఉంది.. వారు ఏ పంటలు వేస్తున్నారో లెక్కలు తీయాలి. ఏ పంటకు ఎంత విద్యుత్ అసవరమో అన్నది గుణించాలి. అన్నింటికి మించి పాతబస్తీలో అక్రంగా వాడుతున్న కరెంట్‌పై కన్నేయాలి. ఇలా దౌర్జన్యం చేస్తున్న వారిని పట్టుకుని కేసులు పెట్టాలి. దొంగ కరెంట్ వాడకం అన్నది నేరంగా గుర్తించి, దీనిని అరికట్టగలగాలి. లేకుంటే బిల్లులు కట్టే వారిపైనే అధిక భారం పడుతూ పోతోంది. ఇదే సందర్భంలో ఖజనాకు భారంగాను, ప్రజలకు భారంగానూ మారుతున్న పథకాలను సవిరీక్షించుకోవడంలో తప్పులేదు. విద్యుత్ వాడకంపై నియంత్రణ లేకుంటే ఉచిత పథకాలు మెడకు చుట్టుకుంటాయి. ఇదే సందర్భంలో దుబారాను అరికట్టకపోతే మరింత భారం తప్పదు. దశాబ్ది ఉత్సవాల వేళ రేవంత్ సర్కార్ మంచి నిర్ణయాలతో ప్రజలకు మరింత చేరువ కావడానికి ముందుకు సాగాలని ఆశిద్దాం..!


## జూన్ 7, 8న ప్రపంచ వరి సదస్సు

- దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్‌లో
- తాజ్‌కృష్ణ హోటల్‌లో నిర్వహణ
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు


**హైదరాబాద్, ప్రజానావ:** దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్ కేంద్రంగా ప్రపంచ వరి సదస్సును జూన్ 7, 8వ తేదీల్లో తాజ్ కృష్ణా హోటల్‌లో నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థ (ఫిలిఫైన్స్) సహకారంతో నిర్వహిస్తున్న ఈ సదస్సులో 28 దేశాల నుంచి దాదాపు 500 మంది వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యాపారులు, అనుబంధ రంగాల ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. వివిధ దేశాల నుంచి వరి శాస్త్రవేత్తలు ఈ వరి సదస్సులో పాల్గొనే అవకాశం ఉందని ఆయన వెల్లడిరచారు. ప్రపంచ వరి సదస్సుకు సన్నాహాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయన్నారు. ఈ సదస్సులో వరి రకాల ప్రదర్శనతో పాటు రాష్ట్రానికి సంబంధించి వివిధ ఉత్పత్తుల లభ్యతపై వ్యవసాయశాఖ ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడిరచారు. భారతదేశంలోనే తొలిసారిగా ప్రపంచ వరి సదస్సు-2024కు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సదస్సు బియ్యం ఎగుమతులను ప్రోత్సహించడం, భారతదేశం, తెలంగాణ నుంచి బియ్యం రకాలను ప్రదర్శించడం, విజ్ఞాన వేదికను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది ఇంటర్నేషనల్ కమోడిటీ ఇన్స్టిట్యూట్ భాగస్వామ్యంతో జరుగుతుంది.

# నాగ్‌పూర్ @ 56 డిగ్రీలు

- దేశవ్యాప్తంగా మండుతున్న ఎండలు
- వడదెబ్బకు ఒక్కరోజే 54 మంది మృతి




**నాగ్‌పూర్, మే 31 :** దేశవ్యాప్తంగా ఎండలు మండుతున్నాయి. రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలతో సూర్యుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. మొన్నటికి మొన్న దేశ రాజధాని దిల్లీలో అత్యధికంగా 52.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోద్కైన సంగతి తెలిసిందే. ఆ ఉష్ణోగ్రతను దాటి ఇప్పుడు మహారాష్ట్రలోని నాగ్‌పూర్ లో ఏకంగా 56 డిగ్రీల ఉష్ణోగ్రత నమోద్కెంది. నాగ్‌పూర్‌లో భారత వాతావరణ విభాగం నాలుగు ఆటోమేటిక్ వెదర్ స్టేషన్స్‌ను ఏర్పాటుచేసింది. ఇందులో రెండిరట గురువారం అసాధారణ ఉష్ణోగ్రతలు చూపించాయి. సోనేగావ్‌లోని ఏడబ్ల్యూఎస్ స్టేషన్‌లో 54 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవగా.. ఉత్తర అంబాజరీ రోడ్డులోని ఐఎండీ కేంద్రంలో రికార్డు స్థాయిలో 56 డిగ్రీలు నమోద్కెంది. మిగతా రెండు స్టేషన్లలో 44 డిగ్రీల ఎండలు ఉన్నట్లు రికార్డయ్యింది. ఇటీవల దిల్లీలోని ముంగేష్‌పూర్‌లో 52.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోద్కైన సంగతి తెలిసిందే. దిల్లీ చరిత్రలో ఇదే అత్యధికం కావడంతో వాతావరణ శాఖ స్పందిందించి. ఆ వాతావరణ స్టేషన్‌లోని సెన్సార్ సరిగా పనిచేస్తుందో, లేదో తనిఖీ చేస్తున్నట్లు తెలిపింది. ఈ పరిణామాల వేళ ఇప్పుడు నాగ్‌పూర్‌లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవడం మరోసారి చర్చకు దారితీసింది. ఇక్కడా సెన్సార్ పనితీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే దీనిపై అధికారులు స్పందించాల్సి ఉంది. మరోవైపు తీవ్రమైన ఎండలు, వడగాలులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఇప్పటికే వడదెబ్బ కారణంగా దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో 54 మంది ప్రాణాలు కోల్పోయారు. అత్యధికంగా బిహార్‌లో 32 మంది మృతి చెందగా.. ఒడిశాలో 10, రాజస్థాన్‌లో ఐదుగురు, ఉత్తరప్రదేశ్‌లో ఒకరు, దిల్లీలో ఒకరు మరణించారు. రానున్న రెండు రోజుల్లో యూపీ, దిల్లీ, చండీగఢ్, హరియాణాలోని పలు ప్రాంతాల్లో దుమ్ము తుపాను వచ్చే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. వడగాలులు తీవ్రంగా ఉన్నందున దేశంలో జాతీయ ఎమ్జన్సీని విధించే అవకాశాలను పరిశీలించాలని రాజస్థాన్ హైకోర్టు కేంద్రానికి సూచించింది. మరోవైపు, దేశంలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించడం కాస్త ఊరటనిచ్చే విషయం. గురువారం కేరళ తీరాన్ని తాకిన ఈ రుతుపవనాలు.. ప్రస్తుతం దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాల్లో విస్తరిస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. రానున్న రోజుల్లో ఇవి మిగతా ప్రాంతాలకు విస్తరించే అవకాశముంది. దీంతో శనివారం నుంచి వడగాలుల తీవ్రత కాస్త తగ్గొచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.




## 6.30 తరువాతే ఎగ్జిట్ పోల్స్

### కీలక ఆదేశాలు జారీ చేసిన ఎన్నికల సంఘం

**న్యూఢిల్లీ, మే 31 :** దేశవ్యాప్తంగా శనివారం వెలువడబోయే ఎగ్జిట్ పోల్స్ అంచనాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ తరుణంలో శుక్రవారం సాయంత్రం కేంద్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. నేటితో లోక్‌సభ ఎన్నికల చివరిదశ పోలింగ్ ముగియనుంది. దీంతో శనివారం సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ వెలువడాల్సి ఉంది. అయితే.. నిర్ణీత సమయం కంటే ముందు ఫలితాలను ఇవ్వకూడదని ఈసీ తాజాగా ఆదేశాలు విడుదల చేసింది. జూన్ 1వ తేదీ శనివారం సాయంత్రం 6:30 తరువాతే ఎగ్జిట్ పోల్స్ విడుదల చేయాలని తెలిపింది. ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 126ఏ(1) ప్రకారం నిబంధనలు పాటించాల్సిందేనని తాజా ఆదేశాల్లో ఈసీ పేర్కొంది. లోక్‌సభ ఎన్నికలతో పాటు ఒడిషా, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు, అలాగే దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల్లోని 25 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరిగాయి. అయితే వీటన్నింటికి ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను ఈసీ బ్యాన్ చేసింది. పూర్తి స్థాయిలో అంతటా పోలింగ్ ముగిసిన తర్వాతే వెల్లడిరచాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్లకు మార్చి 28వ తేదీ జారీ చేసిన నోటిఫికేషన్‌లో ఈసీ స్పష్టంగా పేర్కొంది.

## రూ.200 కోట్ల కుచ్చుటోపీ

- కో-ఆపరేటివ్ బ్యాంక్ జీఎం నిమ్మగడ్డ వాణిబాల అరెస్టు
- భర్త నేతాజీ, కుమారుడు శ్రీహర్ష సైతం

**హైదరాబాద్, ప్రజానావ:** డిపాజిట్ల పేరుతో రూ.200 కోట్లకు కుచ్చుటోపి పెట్టిన కేసులో ప్రధాన నిందితురాలు తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంక్ జనరల్ మేనేజర్ నిమ్మగడ్డ వాణిబాలను హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఆమె భర్త మెకా నేతాజీతో పాటు అతని కుమారుడు శ్రీ హర్షను కూడా అరెస్ట్ చేశారు. తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంకులో పనిచేసే 140 మంది ఉద్యోగులను వాణి బాల మోసం చేశారు. ఆమె మాటలు నమ్మిన ఉద్యోగులు 26 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టారు. ఈ డబ్బు మొత్తాన్ని వాణి బాలకు చెందిన ప్రియాంక ఎంటర్ ప్రైజెస్‌లో డిపాజిట్ చేశారు. శ్రీ ప్రియాంక ఎంటర్ ప్రైజెస్ పేరుతో అబిడ్స్‌లోని తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంక్ జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న నిమ్మగడ్డ వాణి బాల సుమారు 532 మంది నుంచి డిపాజిట్లు వసూలు చేశారు. ఆమె భర్త మేక నేతాజీ, కొడుకు మేక శ్రీహర్షలు డిపాజిట్ల సేకరణ చేశారు. నెలకు 24 శాతం రిటర్న్ ఇస్తామని నమ్మబలికారు. మొత్తం 532 మంది నుంచి డిపాజిట్లు వసూలు చేసి ఆ డబ్బులు తీసుకొని పరార్ అయ్యారు. దీంతో వాణి బాలను ఉద్యోగం నుంచి సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. విషయం బయట పడడంతో బాధితులు తమకు న్యాయం చేయాలని కోరుతూ సీసీస్ పోలీసులను ఆశ్రయించారు. దీంతో వాణి బాల చిట్ ఫండ్ కంపెనీ, శ్రీ ప్రియాంక ఎంటర్ ప్రైజెస్‌పై పోలీసులు కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేపట్టారు. సుమారు రూ. 200 కోట్ల స్కామ్ జరిగినట్లు గుర్తించారు. ప్రధాన నిందితురాలు నిమ్మగడ్డ వాణిబాలతో పాటు ఆమె భర్త, కొడుకును అరెస్ట్ చేశారు.

## విశ్వాసం ఉంటే ఇంట్లోనే ధ్యానం చేయొచ్చు

- బహిరంగంగా ధ్యానంతో ప్రజాధనం వృథా
- ఈ ఎన్నికల్లో ప్రజలు ఇండియా కూటమికే ఓటు
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే భరోసా

**న్యూఢిల్లీ, మే 31 :** కన్యాకుమారిలోని ధ్యానమందిరంలో జూన్ 1వ తేదీ వరకూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధ్యానంలో కూర్చోనుండటంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శుక్రవారం విమర్శలు గుప్పించారు. రాజకీయాలను మతంతో ముడిపెట్టడం సరికాదన్నారు. భగవంతుడి విరీద అంతగా విశ్వాసం ఉంటే ఆ ధ్యానం ఏదో ఇంట్లోనే కూర్చుని చేసుకోవచ్చని వ్యాఖ్యానించారు. దీనికి ఇంతగా ప్రచారం చేసుకోవాలా అని మండిపడ్డారు. రాజకీయాలు, మతం రెండిరటినీ ఒకే గాట కట్టరాదు. వేర్వేరుగానే వాటిని ఉంచాలి. ఒక మతానికి చెందిన వ్యక్తి విరీతో ఉండొచ్చు, మరొకరు విరీకు దూరంగా ఉండొచ్చు. మతపరమైన భావోద్వేగాలను ఎన్నికలతో ముడిపెట్టరాదన్నారు. మోదీ కన్యాకుమారి వెళ్లి డ్రామా అడబోతున్నారు. ఇందుకోసం భారీగా పోలీసు అధికారులను విధుల్లో ఉంచాల్సి వస్తుంది. తద్వారా ఎంతో ప్రజాధనం వృథా అవుతుంది. విరీరు చేసే 'షో' వల్ల దేశానికి కీడు జరుగుతుంది. విరీకు భగవంతుడి విరీద విశ్వాసం ఉంటే ఆ పనేదే ఉంట్లోనే చేసుకోవచ్చని ఖర్గే ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ ఏమి చెప్పినప్పటికీ దేశ ప్రజలు మాత్రం ఆయన నాయకత్వాన్ని అంగీకరించరాదనే నిర్ణయానికి వచ్చినట్టు ఖర్గే తెలిపారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ఈ ఎన్నికల్లో ప్రధానాంశాలుగా ఉన్నాయన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం వంటి అంశాలు ప్రజల మనసుల్లో ఉన్నాయి. ఆంధ్రాలో బీజేపీ కొన్ని సీట్లు గెలుచుకోవచ్చు, కానీ తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలో కాంగ్రెస్‌కు అడ్వాంటేజ్ ఉంది. యూపీలో కూడా కూటమి కారణంగా మాకు మరిన్ని సీట్లు వస్తాయని ఆయన చెప్పారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. రిజర్వేషన్లకు చరమగీతం పాడాలని బీజేపీ అనుకుంటున్నట్టు ప్రజలు గ్రహించారని ఖర్గే చెప్పారు. వారి ఉద్దేశం మంచిద్కెతే 30 లక్షల కేంద్ర ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేసేవారని, వాటిలో సగం ఉద్యోగాలు పేదలు, దళితులు, వెనుకబడిన వర్గాలకు వచ్చేవని అన్నారు. 1982లో 'గాంధీ' సినిమా వచ్చేంత వరకూ ప్రపంచానికి గాంధీజీ గురించి తెలియదంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై ఖర్గే మండిపడ్డారు. గుజరాత్‌కు చెందిన వ్యక్తికే గాంధీజీ గురించి తెలియదంటే ఏమి చెప్పాలి? జాతిపిత గాంధీజీ గురించి విరీరు ఎందుకు ప్రమోట్ చేయలేదు అని ప్రశ్నించారు. విరు మాత్రం గాడ్సే ఐడియాలజీతో వెళ్లాలనుకుంటున్నారు అని ఖర్గే నిశిత విమర్శ చేశారు.

## జూనియర్ కాలేజీలకు ముగిసిన సెలవులు

### నేటి నుంచి తరగతులు ప్రారంభం

**హైదరాబాద్, ప్రజానావ:** వేసవి సెలవులు ముగియడంతో జూన్ 1 నుంచి జూనియర్ కాలేజీలు ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో 2024-25 విద్యా సంవత్సరానికిగాను జూన్ 1 నుంచి ఇంటర్ తరగతులు పునఃప్రారంభం కానున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి వార్షిక అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. వేసవి సెలవుల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీలకు మార్చి 31 నుంచి సెలవులు ప్రకటించిన సంగతి తెలిసిందే. మే 31తో సెలవులు ముగియనున్నాయి. దీంతో శనివారం నుంచి జూనియర్ కాలేజీల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు తరగతులు పునఃప్రారంభం కానున్నాయి. జూనియర్ కాలేజీల పునఃప్రారంభ తేదీ: జూన్ 1గా నిర్ణయించారు. దసరా సెలవులు అక్టోబర్ 10 నుంచి 13 వరకు ఉంటాయి. ఆసరా అనంతరం అక్టోబర్ 13 నుంచి తరగతులు ప్రారంభం అవుతాయి. హాఫ్ ఇయర్ పరీక్షలు: నవంబర్ 18 నుంచి 23 వరకు జరుగుతాయి. సంక్రాంతి సెలవులు జనవరి 11, 2025 నుంచి జనవరి 16 వరకు ఇస్తారు. సంక్రాంతి సెలవుల అనంతరం జనవరి 17 నుంచి తరగతులు ప్రారంభం అవుతాయి. ప్రీ ఫైనల్ పరీక్షలు వచ్చే జనవరి 20 నుంచి 25 వరకు కొనసాగుతాయి. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి మొదటి వారంలో, థియరీ పరీక్షలు మార్చి మొదటి వారంలో ప్రారంభం అవుతాయి. 2024-25 విద్యా సం వత్సరానికి చివరి పని దినం మార్చి 29గా నిర్ణయించారు. వేసవి సెలవులు మార్చి 30 నుంచి జూన్ 1, 2025 వరకు కొనసాగుతాయి. సప్లిమెంటరీ పరీక్షలు మే చివరి వారంలో ఉంటాయి.



## ప్రజ్వల్ రేవణ్ణ అరెస్టు

- లైంగిక దౌర్జన్యాల కేసులో
- ఏప్రిల్ నుంచి పరారీలోనే
- బెంగళూరు ఎయిర్ పోర్టులో అదుపులోకి

**బెంగళూరు, మే 31 :** ఎట్టకేలకు మాజీ ప్రధాని దేవేగౌడ మనవడు, హాసన్ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణ అరెస్ట్ అయ్యారు. పలువురు మహిళలపై ల్కెంగిక దౌర్జన్యానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణను బెంగళూరు పోలీసులు గురువారం అర్ధరాత్రి దాటాక అరెస్టు చేశారు. జర్మనీ నుంచి బయలుదేరిన ఆయన బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగిన వెంటనే సిట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయనను భారీభద్రత మధ్య విచారణ నిమిత్తం సీఐడీ కార్యాయానికి తరలించారు. మాజీ ప్రధాని దేవెగౌడ మనవడు అయిన ప్రజ్వల్ రేవణ్ణ.. ఎన్డీయే కూటమి తరఫున హాసన నుంచి ఎంపీగా బరిలోకి దిగారు. పలువురు మహిళలపై ఆయన ల్కెంగిక దాడి చేసినట్లు వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టడంతో ఆయన గత ఏప్రిల్‌లో దేశం విడిచి పరారయ్యారు. ఇప్పటివరకు రేవణ్ణపై మూడు కేసులు నమోదు అయ్యాయి. ఆయన జాడ కోసం బెంగళూరు పోలీసులు ముమ్మరంగా గాలించారు. ఆయనపై నాలుగుసార్లు నోటీసులు, ఒక అరెస్టు వారెంటు, బ్లూ కార్నర్, రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయ్యాయి. దౌత్య పాస్‌పోర్టు రద్దు చేసేందుకు కేంద్ర విదేశాంగ శాఖ చర్యలు చేపట్టింది. విచారణకు హాజరు కావాలని ఆయన తండ్రి హెచ్‌డీ రేవణ్ణ, మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ బహిరంగానే కోరారు. ఈ నేపథ్యంలో తనపై నమోద్కెన కేసుల విచారణకు సహకరిస్తానని, మే 31న 'సిట్' ముందు హాజరవుతానని ఇటీవల తొలిసారి వీడియో సందేశంలో రేవణ్ణ పేర్కొన్నారు. మరోవైపు బెంగళూరు కోర్టులో రేవణ్ణకు ఎదురుదెబ్బ తగిలింది. ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు తిరస్కరించింది.

## కేసీఆర్‌తో హర్కర వేణుగోపాల్ భేటీ

### దశాబ్ది ఉత్సవాలకు ఆహ్వానం అందచేత

**హైదరాబాద్, ప్రజానావ:** మాజీ సీఎం కెసిఆర్‌ను ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్ కలిశారు. బంజారాహిల్స్ లోని కేసీఆర్ నివాసానికి వెళ్లిన వేణుగోపాల్..జూన్ 2 జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో పాల్గొనాలని ప్రభుత్వం తరపున ఆహ్వానించారు. సిఎం రేవంత్ ఆదేశాలతో వేణుగోపాల్ వెళ్లి ఆహ్వాన పత్రికను అందచేశారు. ఉత్సవాల్లో పాల్గొనాలని విన్నవించారు. కాగా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం అన్ని ఏర్పాటు చేస్తోంది. ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్ మాట్లాడుతూ.. తెలంగాణ అవరణలో కేసీఆర్ కీలక పాత్ర పోషించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలని ప్రభుత్వం తరపున ఆహ్వాన లేఖను కేసీఆర్‌కు అందజేశామని అన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకలకు తెలంగాణ ఉద్యమకారులను కూడా సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానం పంపారు. గురువారం (మే 30) సచివాలయంలో వివిధ పార్టీల నేతలు, ప్రముఖులు, ఉద్యమకారులతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి.. రాష్ట్ర అవతరణ వేడుకలు, రాష్ట్రగీతం, రాజముద్రపై చర్చించారు. రాష్ట్రఅవతరణ వేడుకల్లోనే రాష్ట్ర గీతం విడుదల చేయాలని నిర్ణయించారు. రాష్ట్ర రాజముద్రపై ఇంకా చర్చలు జరుపుతున్నందున ఆవిష్కరణను వాయిదా వేశారు.

# వంద టన్నుల బంగారం ఇంగ్లండ్ నుంచి దిగుమతి

- ప్రత్యేక విమానంలో రాక
- భారీ బందోబస్తు మధ్య తరలించిన ఆర్‌బీఐ



**ముంబయి, మే 31:** ఇంగ్లాండ్ నుంచి భారీఎత్తున బంగారం నిల్వలను ఆర్‌బీఐ భారత్‌కు తరలించింది. దాదాపు 100 టన్నులు అంటే లక్ష కిలోల పసిడిని దేశీయ ఖజానాలో చేర్చింది. 1991 తర్వాత ఈ స్థాయిలో బంగారాన్ని తరలించడం ఇదే తొలిసారి. అప్పట్లో ఆర్థిక సంక్షోభం కారణంగా భారత్ పెద్దఎత్తున పసిడి నిల్వలను తనఖా పెట్టాల్సివచ్చింది. రవాణా, నిల్వ సర్దుబాట్లలో భాగంగానే భారత్ ఇంతమొత్తం బంగారాన్ని తీసుకొచ్చింది. దేశీయంగా ముంబయి మింట్ రోడ్డు సహా నాగ్‌పుర్‌లోని పాత కార్యాలయాల్లో ఆర్‌బీఐ పుత్తడిని నిల్వ చేస్తుంటుంది. కొన్నేళ్లుగా కేంద్ర రిజర్వ్ బ్యాంకు పెద్దఎత్తున బంగారాన్ని కొనుగోలు చేస్తూ వస్తోంది. దీన్ని ఎక్కడ నిల్వ చేయాలనేది ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ క్రమంలో విదేశాల్లోని మన నిల్వలు గణనీయంగా పెరిగాయి. దీంతో కొంత మొత్తాన్ని భారత్‌కు తీసుకురావాలని నిర్ణయించింది. చాలా దేశాల కేంద్ర బ్యాంకులు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌లో తమ బంగారాన్ని నిల్వ చేస్తుంటాయి. అదే బాటలో భారత్ సైతం అక్కడి డిపాజిటరీల్లో పెద్దఎత్తున పసిడిని నిల్వ చేస్తూ వచ్చింది. 2024 మార్చి ముగిసేనాటికి ఆర్‌బీఐ వద్ద 822.1 టన్నుల బంగారం ఉంది. దీంట్లో 413.8 టన్నులు ఇతర దేశాల్లో నిల్వ చేసి ఉంచింది. ఇటీవల కొన్నేళ్లుగా వం-సగా కొనుగోలు చేస్తూ వచ్చిన ఆర్‌బీఐ గత ఏడాది 27.5 టన్నుల పసిడిని కొత్తగా నిల్వల్లో చేర్చింది. ఈ ఏడాది కొనుగోళ్ల జోరు మరింత పెరిగింది. జనవరి%-% ఏప్రిల్ వ్యవధిలోనే 2023 మొత్తం కంటే ఒకటిన్నర రెట్లు అధిక బంగారం కొనుగోలు చేయడం గమనార్హం. రవాణా, భద్రత విషయాలను పరిగణనలోకి తీసుకుంటే 100 టన్నుల బంగారాన్ని భారత్‌కు తరలించడం మామూలు విషయం కాదు. దీనివెనక కొన్ని నెలల కసరత్తు అవసరం. ఆర్‌బీఐ, ఆర్థికశాఖ సహా వివిధ ప్రభుత్వ శాఖలు, స్థానిక యంత్రాంగం మధ్య సమగ్ర సమన్వయం ఉండాలి. ఈ బంగారాన్ని భారత్‌కు తీసుకొచ్చేందుకు తొలుత ఆర్థికశాఖ నుంచి ఆర్‌బీఐ కస్టమ్స్ సుంకం మినహాయింపు తీసుకుంది. సాధారణంగా అన్ని దిగుమతులపై వర్తించే ఐజీఎస్టీ మాత్రం తప్పలేదు. తద్వారా వచ్చే ఆదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో కూడా పంచుకోవాల్సి ఉండటమే దీనికి కారణం. ఇంత పెద్ద మొత్తంలో బంగారాన్ని భారత్‌కు తరలించేందుకు ప్రత్యేక విమానాన్ని ఉపయోగించారు. పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశారు. తాజా తరలింపుతో ఆర్‌బీఐ నిర్వహణ వ్యయాలు స్వల్ప స్థాయిలో తగ్గుతాయి. ఇప్పటి వరకు బంగారం నిల్వ చేసినందుకు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌కు చెల్లిస్తూ వచ్చిన రుసుము ఇకపై చెల్లించనక్కరలేదు.



## శ్రీవారిని దర్శించుకున్న అమిత్ షా దంపతులు

**తిరుమల, ప్రజానావ:** మరో నాలుగు రోజుల్లో ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. ఈ క్రమంలోనే రాజకీయ ప్రముఖులంతా ద్కెవ దర్శనం చేసుకుంటున్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా.. తన సతీమణి సోనాల్ షాతో కలిసి తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. మహాద్వారం గుండా ఆలయంలోకి ప్రవేశించిన అమిత్ షా దంపతులు.. శ్రీవారి అభిషేకసేవలో పాల్గొన్నారు. అమిత్ షా దంపతులకు ఆలయ పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గత కొద్ది రోజులుగా అమిత్ షా విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. కశ్మీర్ నుంచి తమిళనాడు వరకూ పర్యటించిన ఆయన ఎన్నికల ప్రచారం ముగియడంతో తిరుమల శ్రీవారి సన్నిధిలో గడపాలని నిర్ణయించుకున్నారు. ఎన్నికల తుది విడత ప్రచారం ముగియడంతో గురువారం సాయంత్రం 6.15 గంటలకు అమిత్ షా దంపతులు రేణిగుంటకు చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో తిరుమలకు చేరుకున్నారు. రాత్రికి వకుళామాత అతిథిగృహంలో బస చేశారు. శుక్రవారం ఉదయం శ్రీవారిని దర్శించున్నారు. మధ్యాహ్నం తిరుమల నుంచి తిరిగి ఢిల్లీకి వెళ్లనున్నారు. ఎన్నికల ఫలితాలకు ముందు అమిత్ షా శ్రీవారిని దర్శించుకోవటానికి రావటం ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఆగని చిన్నారుల కిడ్నాప్ దందా

### కిడ్నాప్ చేసి విక్రయించేందుకు ప్రయత్నించిన ముగ్గురు అరెస్ట్

**హైదరాబాద్, ప్రజానావ:** చిన్నారులను కిడ్నాప్ చేసి విక్రయించేందుకు ప్రయత్నించిన ముగ్గురు ముఠా సభ్యులను పోలీసులు అరెస్టు చేసి కటకటాల్లోకి నెట్టారు. ఈ దారుణమైన సంఘటన సైబరాబాద్ కమిషనరేట్ ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కేసు వివరాలను శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి వెల్లడించారు. కర్నూలు ప్రాంతానికి చెందిన చిన్న, లక్ష్మి అనే దంపతులు చిన్న చిన్న పనులు చేస్తూ శంషాబాద్ పట్టణంలోని ఫ్లై ఓవర్ కింద నిద్రిస్తూ జీవనం సాగిస్తున్నారు. అదే క్రమంలో ఈ నెల 27వ తేదీన తన ఇద్దరు కూతుళ్లతో కలిసి నిద్రపోతున్న సమయంలో.. ముగ్గురు దండు హనుమంతు, దండు చందన, భంగపతి స్వాతిలు కలిసి చిన్న, లక్ష్మితో నిద్రిస్తున్న ఒక నెల కూతురును తీసుకుని పరారయ్యారు. అయితే ఉదయం లేచి చూసేసరికి చిన్నారి కనిపించలేదు. దీంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికిన ఆచూకీ లభించలేదు. దీంతో ఆర్జీఐఏ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు ఆధారంగా నిందితులను గుర్తించారు. నిందితులు దండు హనుమంతు, దండు చందన, భంగపతి స్వాతిలను సిద్ధాంతి వద్ద గుర్తించి వారి వద్ద ఉన్న చిన్నారిని క్షేమంగా పట్టుకున్నారు. నిందితులు రాజేంద్రనగర్ మైలార్ దేవ్ పల్లికి చెందిన వారుగా గుర్తించారు. అయితే ఆర్థిక ఇబ్బందులతో మద్యం సేవించి చిన్నారులను కిడ్నాప్ చేసి విక్రయించి సొమ్ము చేసుకుని విలాసాలకు పాల్పడుతున్నట్లు డీసీపీ నారాయణరెడ్డి పేర్కొన్నారు. చిన్నారిని తల్లిదండ్రుల చెంతకు క్షేమంగా చేర్చిన అధికారులను డీసీపీ నారాయణరెడ్డి ప్రశంసించారు. చిన్నారులను బయటకు వదలవద్దని, ఎవరైనా కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని డీసీపీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కారులో తరలిస్తున్న బంగారం పట్టివేత

**నెల్లూరు, ప్రజానావ:** నెల్లూరు నగరంలో పోలీసులు తనిఖీలు చేపట్టాగా.. ఈ తనిఖీల్లో భారీగా బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఓ కారులో బంగారాన్ని తరలిస్తున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందడంతో చాకచక్యంగా నిందితులను పట్టుకుని అరెస్ట్ చేశారు. నెల్లూరి జిల్లాలోని కావలిలో భారీగా బంగారాన్ని పోలీసులు పట్టుకున్నారు. కలకత్తా - చెన్నై రహదారిపై వాహనాల తనిఖీలో ఎలాంటి బిల్లులు లేకుండా కారులో తరలిస్తున్న సుమారు రెండున్నర కోట్ల విలువైన మూడు కిలోల బంగారు బిస్కెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బంగారాన్ని చెన్నై నుంచి విజయవాడకు నిందితులు తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. కారు వెనెక సీట్లో ప్రత్యేకంగా అమర్చిన అరలో బంగారం రవాణా చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులు ఆశిష్, గిరీష్ కుమార్, కమలేష్‌లు చెన్నై టీ నగర్‌లోని లక్ష్మి జ్యువెల్లర్స్‌లో పనిచేస్తున్నారని చెప్పారు. నిందితులను అరెస్ట్ చేసి పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

## మలద్వారంలో బంగారం దాచి..

### అధికారుకు పట్టుబడ్డ ఎయిర్ హోస్టెస్

**న్యూఢిల్లీ, మే 31 :** బంగారం స్మగ్లింగ్ చేస్తూ ఓ ఎయిర్‌హోస్టెస్ అధికారుల ముందు అడ్డంగా దొరికిపోయింది. సుమారు కేజీ బంగారాన్ని మలద్వారం భాగాల్లో దాచుకుని తరలిస్తుండగా డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు గుర్తించి అరెస్ట్ చేశారు. డీఆర్‌ఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. నిందితురాలు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌కు చెందని ఎయిర్ హోస్టెస్ సురభి ఖాతున్‌గా గుర్తించారు. మే 28న మస్కట్ నుంచి కేరళ కన్నూర్‌కు వచ్చిన విమానంలో ఆమె క్రూ సిబ్బందిగా ఉన్నారు. విమానం కన్నూర్ చేరుకోగానే.. అధికారుల తనిఖీల్లో ఎయిర్‌హోస్టెస్ బండారం బయటపడింది. ఆమె మలద్వారంలో సుమారు 960 గ్రాముల బంగారాన్ని దాచిపెట్టి అక్రమంగా తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ మేరకు ఆ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు డీఆర్‌ఐ అధికారులు తెలిపారు. అనంతరం సురభి ఖతున్‌ను కోర్టులో ముందు హాజరుపరచగా.. 14 రోజుల రిమాండ్ విధించినట్లు వెల్లడించారు. కాగా, సురభి ఖాతున్ బంగారాన్ని ఇలా అక్రమంగా తరలించడం ఇదేమీ తొలిసారి కాదు. గతంలోనూ చాలాసార్లు బంగారాన్ని స్మగ్లింగ్ చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది.



## హామీలన్నీ నెరవేర్చే బాధ్యత నాదే

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ

**ఖమ్మం, ప్రజానావ :** ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ప్రణాళిక ప్రకారం నెరవేరుస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులతో సహా ఈ ప్రాంత సాగునీటికి కృషి చేస్తానని అన్నారు. పాలేరు నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తెలంగాణాలో మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామని, ఇళ్ళు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. పాఠశాల, రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం త్వరలోనే పూర్తి చేపిస్తామన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు ఇస్తామన్నారు. పాలేరు నియోజకవర్గం తన సొంత ఇల్లు అని, ఎన్నికల కోడ్ అయిపోగానే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు మొదలవుతాయన్నారు. అడిగిన సమస్యలే కాకుండా అడగని సమస్యలు కూడా పరిష్కరిస్తాని చెప్పారు. ప్రజలు అడిగిన కోరికలు తీర్చే బాధ్యత తనదన్నారు. భవిష్యత్‌లో ఏ సమస్య వచ్చినా ఇందిరమ్మ కమిటీ ద్వారా తనకు తెలియచేయాలని, ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మీ పెద్ద కొడుకుగా పనిచేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సాగర్లోఓ నీరు లేకున్నా పాలేరు రిజర్వాయర్ ద్వారా అందించే ప్రయత్నం చేస్తానని అన్నారు.

## బడిబాటకు రంగం సిద్ధం

**భద్రాద్రి కొత్తగూడెం, ప్రజానావ:** జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని 3 నుంచి నిర్వహించేందుకు రంగం సిద్ధం చేశారు. బడిబయట ఉంటున్న విద్యార్థులను బడిలో చేర్పించేలా కార్యక్రమం ముందుకు తీసుకుని వెళతామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వ రాచారి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంపొందించేందుకు ఏటా 'బడిబా ట' నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించనున్నారు. ప్రభుత్వ స్కూళ్లలో బోధనా వసతులను తల్లిదండ్రులకు వివరించి పిల్లలకు ప్రవేశాలు కల్పించనున్నా రు. రోజుకొక ప్రత్యేకతతో జూన్ 19 వరకు సుమారు పక్షం రోజుల పాటు కార్యక్రమాల్ని నిర్వహిస్తారు. తల్లిదండ్రుల్లో చైతన్యం కల్పించి సర్కారు బడుల్లో ప్రవేశాల సంఖ్య పెంచాలని, ఇందుకోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని అధికారులకు విద్యాశాఖ తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఏటా విద్యా సంవత్సరం ప్రారంభానికి పక్షం రోజుల ముందే బడిబాట నిర్వహిస్తుంటారు. మునుపటి కంటే ఈ కార్యక్రమానికి ఆదరణ పెరుగుతున్నట్లు విద్యాశాఖ గుర్తించింది. వినూత్న కార్యక్రమాల తో పిల్లలు, వారి తల్లిదండ్రులను ఆకట్టుకొని సత్వర ప్రవేశాలు కల్పించాలని ఉన్నతాధికా రులు సూచిస్తున్నారు. ఇప్పటికే తెలుగుతో పాటు ఆంగ్ల మాధ్యమంలోనూ బోధన సాగు తోంది. ఉపాధ్యాయుల బోధన నైపుణ్యాలు మెరుగుపడేందుకు నిరంతర శిక్షణలు ఇస్తున్నారు. విద్యార్థులకు కార్పొరేట్ విద్యాల యాల స్థాయిలో 2 జతల ఏకరూప దుస్తులు, ద్విభాషా పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకా లను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. సన్నబి య్యంతో మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్నారు. ఉదయాన్నే రాగిజావ అందిస్తున్నారు. రవాణా భత్యం వంటివీ సమకూర్చుతున్నారు. గత సంవత్సరం సాధించిన ఫలితాలు ప్రవేశాల పెంపునకు దోహదపడతాయని ఉపాధ్యాయులు భావిస్తున్నారు.

## విత్తన గోదాముల్లో తనిఖీలు

**ఆదిలాబాద్, ప్రజానావ:** విత్తన గోదాముల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ఠ చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం పేర్కొన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని విత్తన, ఎరువుల గోదాములను వ్యవసాయ శాఖ అధికారులు, డీఎస్పీ జీవన్ రెడ్డితో కలిసి ఎస్పీ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న విత్తన గోదాముల్లో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. ఎవరు బ్లాక్ చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారి వెంట జేడీఏ పుల్లయ్య తదితరులున్నారు. ఇదిలావుంటే ఒకే రకం విత్తనాలు వాడొద్దని, ప్రతికూల వాతావరణం ఏర్పడితే నష్టపోయే ప్రమాదం ఉందని ఏఈవో శంకర్ పేర్కొన్నారు. బెల్సరీ రాంపూర్‌లో రైతులకు విత్తన కొనుగోళ్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. జిల్లాలో 50 రకాల పత్తి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, అవన్నీ ప్రభుత్వ గుర్తింపు పొందినవేనని చెప్పారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన రసీదులు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. తక్కువ ధర, ఎక్కువ దిగుబడి వస్తుందని గ్రామాలకు వచ్చి మాయ మాటలు చెప్పే వారిని నమ్మవద్దని కోరారు.

# నా తల్లిదండ్రులు జాగ్రత్త..!

- ఈ సారి ఎంతకాలం జైలులో ఉంటానో తెలియదు
- నేను వచ్చేంత వరకు పథకాలన్నీ కొనసాగుతాయి
- జైలులో నన్ను చిత్రహింసలకు గురి చేస్తారు
- అయినా నేను వాళ్లకు లొంగేది లేదు
- ఢిల్లీ ప్రజలకు సందేశం పంపిన సీఎం కేజ్రీవాల్

**ఢిల్లీ :** మరో రెండు రోజుల్లో జైలుకు వెళుతున్నానని, ఈ సారి జైల్లో ఎంతకాలం ఉంచుతారో తెలి యదు. కానీ నేను వచ్చే వరకు పథకాలన్ని కొనసా గుతాయని ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అన్నారు. సోషల్ మీడియా వేదికగా వీడియో విడుదల చేసిన ఆయన ప్రజ లకు సందేశం ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారానికి సుప్రీంకోర్టు నాకు 21 రోజుల సమయం ఇచ్చిందని, అది ముగియడంతో ఎల్లుండి నేను తిరిగి తీహార్ జైలుకు వెళ్తాను అని చెప్పారు. ఈసారి నన్ను ఈ సారి ఎంతకాలం జైలులో ఉంచుతారో నాకు తెలియదు. కానీ నియంతృత్వం నుండి దేశాన్ని రక్షించడానికి జైలుకు వెళుతున్నందుకు గర్విస్తున్నానన్నారు.



### జైలులో చిత్రహింసలు పెట్టారు

నేను జైలులో ఉన్నప్పుడు వారు నన్ను లొంగదీసుకోవడానికి ప్రయత్నించారు, కానీ వారి ప్రయత్నాలు ఫలించలేదని తెలిపారు. నన్ను జైల్లో ఎన్నో రకాలుగా చిత్రహింసలకు గురి చేశారని, నా మెడిసిన్ కూడా నిలిపివేశారని, వారు ఎందుకు అలా చేశారో.. వారికి ఏం కావాలో నాకు అర్థం కాలేదన్నారు. నేను జైలుకు వెళ్లినప్పుడు నా బరువు 70 కిలోలు ఉండగా.. ఇప్పుడు 64 కిలోలకు వచ్చిందని, ఈ వ్యక్తులు ఏమి చేశారో నాకు తెలియదు కానీ నేను జైలు నుంచి విడుదల అయినప్పటి నుంచి బరువు పెరగడం లేదని తెలిపారు. డాక్టర్లు పలు రకాల టెస్టులు చేసి.. ఇది శరీరంలో ఏదో ఒక తీవ్రమైన వ్యాధికి సంకేతంగా ఉందని తెలిపారని అన్నారు.

### నేను ఎక్కడ ఉన్న సంక్షేమ పథకాలు కొనసాగుతాయి

ఈ సారి నేను లొంగిపోవడానికి దాదాపు 3 గంటలకు నా ఇంటి నుండి బయలుదేరతానని, ఈసారి వారు నన్ను ఇంకా ఎక్కువగా హింసించవచ్చు, కానీ నేను తలవంచను అని తేల్చి చెప్పారు. నేను ఎక్కడ ఉన్నా.. మీ ఉచిత విద్యుత్, మొహల్లా క్లినిక్‌లు, ఆసుపత్రులు, ఉచిత మందులు, చికిత్స, 24 గంటల కరెంటు మరియు అనేక ఇతర విషయాలు కొనసాగుతాయని, అలాగే నేను తిరిగి వచ్చిన తర్వాత నేను ప్రతీ తల్లి, సోదరికి ప్రతి నెల రూ 1000 ఇవ్వడం ప్రారంభిస్తానని స్పష్టం చేశారు. ఇక ఈ రోజు నేను నా కుటుంబం కోసం మీ నుండి ఒక విషయం అడగాలనుకుంటున్నాను అని, నా తల్లిదండ్రులు చాలా పెద్దవారు. మా అమ్మ చాలా అనారోగ్యంతో ఉంది. జైలులో ఉన్నా కూడా ఆమె గురించి నేను చాలా ఆందోళన చెందుతున్నానని, నా తర్వాత నా తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలని, వారి కోసం ప్రార్థించాలని ప్రజలను కేజ్రీవాల్ కోరారు.



## పొగాకు ఉత్పత్తులతో 60శాతం మరణాలు

**కరీంనగర్ డీఎంహెచ్‌వో సుజాత**

**కరీంనగర్, ప్రజానావ:** దేశంలో పొగాకు ఉత్పత్తులైన సిగరెట్, పాన్ మసాలా, జర్దా, గుట్కా, తంబాకు, కర్ర తదితర వాటి 60శాతం మరణాలు సంభవిస్తున్నాయని కరీంనగర్ డీఎంహెచ్‌వో సుజాత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో అవగాహన ర్యాలీ జెండా ఊపి సుజాత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వలన అసంక్రమిక వ్యాధులైన క్యాన్సర్, రక్త పోటు, ఊపిరితిత్తుల వ్యాధులు, కార్డియో మస్కులర్ వ్యాధులు, డయాబెటిక్ వంటి దీర్ఘకాలిక రోగాలకు 60 శాతం మరణాలు సంభవిస్తున్నాయని, దీని వలన ప్రతి రోజు 3500 చనిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలో పొగాకు ఉత్పత్తుల ఉత్పత్తి, అమ్మకం నిషేధ చట్టం కోప్టా యాక్ట్ ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడం నేరమని, 18 ఏండ్లలోపు పిల్లలకు పొగాకు ఉత్పత్తుల అమ్మకం నిషేధమని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో పొగాకు ఉత్పత్తుల వినియోగం వలన వచ్చే వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమాలు 128 విద్యాసంస్థల్లో, 148 గ్రామాల్లో నిర్వహించినట్టు చెప్పారు. అలాగే, రైల్వే స్టేషన్, బస్టాండ్, పాఠశాలల్లో పొగాకు వ్యతిరేక హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశామన్నారు. ఈ అవగాహన ర్యాలీలో టీబీ జిల్లా అధికారి డాక్టర్ కేవీ రవీందర్‌రెడ్డి, ఎంసీహెచ్ పీవో డాక్టర్ సనా జవేరియా, ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్ శిల్ప, ఎస్‌వో ఆర్‌ఎల్ కాంతారావు, డీపీసీ కోఆర్డినేటర్ సీహెచ్ రంగారెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## అత్యుత్తమ సేవలతోనే మంచి గుర్తింపు

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**

**కరీంనగర్, ప్రజానావ:** అధికారులు విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలందించినప్పుడే ప్రజల్లో మంచి గుర్తింపు వస్తుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి కరీంనగర్‌లోని కృషి భవన్‌లో సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ పుల్లా నతానియేలు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. దీనికి అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 40 సంవత్సరాలపాటు నతానియేలు అత్యుత్తమ సేవలందించి ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. ఏ పని అప్పగించిన నిస్వార్థంగా, అంకితభావంతో పూర్తి చేసేవారని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో పుట్టి జాబ్ సంపాదించుకొని, తిరిగి ఇక్కడే ఉద్యోగ విరమణ చేయడం చాలా అరుదు అని చెప్పారు. 40 సంవత్సరాల పాటు సేవలందించడం ఆషామాషీ కాదని పేర్కొన్నారు. నతాని యల్ సంపూర్ణ ఆరోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అదనపు కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సోషల్ వెల్ఫేర్ అధికారులు సిబ్బంది విరమణ పొందిన నతానియేలును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ పవన్‌కుమార్, ఆర్డీవో ముఖ్య మహేశ్వర్, సీపీవో కొమురయ్య, వయోజన విద్య డీడీ జయశంకర్ పాల్గొన్నారు.

## పోలీస్ స్పోర్ట్స్ మీట్ ముగింపు

**మల్టీజోన్ ఐజీ-1 ఏవీ రంగనాథ్ హాజరు**



**కరీంనగర్, ప్రజానావ:** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పోలీసులకు నిర్వహించిన 2024 వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ శుక్రవారం కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్‌లో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మల్టీ జోన్ ఐజీ-1 ఏవీ రంగనాథ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి సీపీ అభిషేక్ మహంతి స్వాగతం పలికారు. పోలీస్ ఆర్మ్డ్ రిజర్వు పోలీసులు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జట్ల వారీగా స్పోర్ట్స్ పరేడ్ నిర్వహించారు. తర్వాత స్పోర్ట్స్ మీట్ లైట్ వెలిగించారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ మొన్నటి వరకు ఎన్నికల హడావుడి ఉండి, మరో నాలుగు రోజుల్లో ఎన్నికల కౌంటింగ్ ఉండగా, ఈ మధ్య అతి తక్కువ విరామంలో విధుల్లో నిమగ్నమై ఉన్న పోలీసులకు అతి తక్కువ సమయంలో చాలా గొప్పగా ఈ మీట్ నిర్వహించారన్నారు. ఇందుకు సీపీని అభినందించారు. నిత్యం విధుల్లో ఉండే పోలీసులకు ఇటువంటి ఆటలతో మానసికోల్లాసమే కాకుండా శారీరక ధృఢత్వంతో పాటు ఆత్మవిశ్వాసమూ పెరుగుతుందని చెప్పారు. ఈ మీట్‌లో భాగంగా సిబ్బందికి అథ్లెటిక్స్, వాలీబాల్, ఫుట్‌బాల్, క్రికెట్, బ్యాడ్మింటన్, హ్యాండ్‌బాల్, కబడ్డీతో పాటు మొత్తం 12 క్రీడల్లో పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

# పండుగలా బడిబాట నిర్వహించండి

- బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి
- పాఠశాలల్లో పనులన్నీ సత్వరమే పూర్తి చేయాలి..
- కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి
- ముంజంపల్లి, జగ్గయ్యపల్లి పాఠశాలల్లో అభివృద్ధి పనుల పరిశీలన





**కరీంనగర్, ప్రజానావ:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బడి బాట కార్యక్రమాన్ని గ్రామాల్లో పండుగలా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. శుక్రవారం మానకొండూర్ మండలం ముంజంపల్లి, జగ్గయ్యపల్లి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ఏమేం పనులు చేపట్టారు? ఎంత వ్యయం? పనులు ఎంత వరకు పూర్తయ్యాయి? అని అడిగి తెలుసుకున్నారు. పనులు నాణ్యతతో చేపట్టాలని, విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేలా చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బడీడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పేర్కొన్నారు. హాజరు శాతాన్ని పెంచాలని, ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారులు ప్రత్యేకంగా కృషి చేయాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువు పూర్తయిన తర్వాత చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలలో చేపడుతున్న అభివృద్ధి పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలకు కొత్త రూపు తీసుకు వస్తున్నామని చెప్పారు. తాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్ నిర్మాణం, గదుల్లో ఫ్లోరింగ్ తోపాటు పలు పనులు చేయిస్తున్నామని తెలిపారు. జూన్ 4 లోపు ఏ ఒక్క పని మిగిలి పోకుండా చూడాలని పేర్కొన్నారు. పనులకు సంబంధించిన ఎంబీ రికార్డులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సైతం వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కిచెన్ షెడ్ల నిర్మాణంతోపాటు ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జూన్ 4వ తేదీ లోపు పనులు పూర్తి చేసి పాఠశాలలను అందంగా రెడీ చేయాలని సూచించారు. ఇందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో జనార్దన్ రావు, ఎంపీడీవో నర్సయ్య, ఎంఈఓ మధుసూదనాచారి పాల్గొన్నారు.

# ఒకే రకంపై ఆధారపడొద్దు

- రైతులు విభిన్న రకాల పత్తి విత్తనాలను వాడాలి
- లైసెన్స్‌డ్ దుకాణాల్లోనే విత్తనాలు, పురుగు మందులను కొనాలి
- రసీదులు తప్పకుండా భద్రపరుచుకోవాలి
- విత్తనాల కొరత రావద్దు.. రైతులు ఇబ్బందులు పడొద్దు
- కలెక్టర్ కలెక్టర్ పమేలా సత్పతి
- కరీంనగర్‌లో ఆకస్మికంగా విత్తనాలు, పురుగుమందుల ఏజెన్సీల్లో తనిఖీ



**కరీంనగర్, ప్రజానావ:** రైతులు విభిన్న రకాల కంపెనీల పత్తి విత్తనాలను సాగుకు వాడాలని, ఒకే రకంపై ఆధారపడవద్దని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. శుక్రవారం కరీంనగర్‌లోని గాంధీ రోడ్‌లో వైష్ణవి, మార్కెట్ రోడ్‌లోని రెడ్డి విత్తనాలు, పురుగుమందుల దుకాణాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పత్తి విత్తనాల విక్రయాలపై దుకాణ యజమానుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఏ రకం పత్తి విత్తనాలను రైతులు అధికంగా కొంటున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎందుకు ఒకే విధమైన పత్తి విత్తనాన్ని కొనుగోలు చేస్తున్నారని ప్రశ్నించారు. అనంతరం రిజిస్టర్లను పరిశీలించారు. ప్రొఫార్మా ప్రకారం రైతుల వివరాలు నమోదు చేస్తున్నారా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. రెడ్డి ఏజెన్సీలో పత్తి విత్తనాలు కొనుగోలు చేసిన రైతుతో వ్యవసాయ అధికారితో ఫోన్‌లో మాట్లాడించి, వివరాలు తెలుసుకున్నారు. ఆయన చెప్పిన వివరాలు.. దుకాణంలో ఉన్న వివరాలను కలెక్టర్ సరి చూసుకున్నారు. రైతుల వివరాలు పక్కాగా నమోదు చేయాలని సూచించారు. పత్తి విత్తనాల ప్యాకెట్లను స్వయంగా పరిశీలించారు. వాటికి సంబంధించిన ధర, ఎంత వెయిట్ ఉంటుందనే వివరాలను కనుక్కున్నారు. అలాగే గోదాముల్లో నిల్వ ఉంచిన పత్తి విత్తనాల బ్యాగులు, వరి విత్తనాల బ్యాగులను పర్యవేక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పత్తి విత్తనాలను నిబంధనలను ప్రకారం విక్రయించాలని సూచించారు. రైతులు ఒకే రకమైన పత్తి విత్తనాన్ని ఎక్కువగా వాడవద్దని, విభిన్న రకాలను పంటల సాగులో వాడాలని పేర్కొన్నారు. విత్తనాలు, పురుగుమందుల కొరత రాకుండా ముందు జాగ్రత్తగా ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. వ్యాపారులు నిబంధనలను పాటించాలని, లైసెన్సులను గడువు దాటక ముందే రెన్యువల్ చేసుకోవాలని ఆదేశించారు. రైతులు లైసెన్సులు కలిగిన వ్యాపారుల వద్దే విత్తనాలు, పురుగు మందులను కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. కొనుగోలు చేసే సమయంలో రసీదులు తప్పకుండా తీసుకుని భద్రపరుచుకోవాలని తెలిపారు. రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత వ్యాపారులు, వ్యవసాయ అధికారులపై ఉందని చెప్పారు. రైతులు లైసెన్సులు లేని వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బత్తిని శ్రీనివాస్, కరీంనగర్ ఏడిఏ రణధీర్ రెడ్డి, అర్బన్ వ్యవసాయ అధికారి హరిత పాల్గొన్నారు.



## ప్రైవేటు విద్యా సంస్థల్లో పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలి

**బీఎంఎస్ జిల్లా అధ్యక్షుడు పసుల శ్రవణ్**

**కరీంనగర్, ప్రజానావ:** ప్రభుత్వ ఆమోదిత ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో బోధనేతర సిబ్బందికి ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు పసుల శ్రవణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం కరీంనగర్‌లోని బీఎంఎస్ కార్యాలయంలో జిల్లా ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందికి ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో ఆలోచన చేయాలని సూచించారు. లేనిపక్షంలో బీఎంఎస్ ఆధ్వర్యంలో కార్యాచరణ చేపట్టి, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఎంఎస్ రాష్ట్ర నాయకులు పప్పుల సురేష్, జిల్లా నాయకులు ఎండీ సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

**కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి**



**గన్నేరువరం, ప్రజానావ :** మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాధించడం అనేది ఎన్నో సంవత్సరాలు కల తెలంగాణ ఉద్యమంలో అమరులైన సుమారు 1200. మందికి పైగా అమరుల ప్రాణ త్యాగాల వల్ల తెలంగాణ సహకారం అయింది అని అన్నారు తెలంగాణ వస్తే నీళ్ళ నిధులు నియకలు వస్తా యన్న ఉద్దేశంతోటి తెలంగాణ సాధించుకోవడం జరిగింది అ రోజు సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వడం జరిగింది ఈనెల జూన్ 2.హైదరాబాద్ లో జరిగే తెలంగాణ ఆవిర్భా వేడుకలకు ముఖ్యఅతిధి శ్రీమతి సోనియా గాంధీ హాజరు వడం జరుగుతుంది ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఊరు వాడ పల్లె పట్టణాలు మండలం కేంద్రం జిల్లా కేంద్రంలలో మానకొండూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరగనున్నయని కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి అల్లూరిశ్రీనాథ్ రెడ్డి తెలిపారు.

## బెదిరింపులకు పాల్పడ్డ ఇద్దరి అరెస్ట్

**చందుర్తి, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో కమటం లక్ష్మీరాజ్యం అనే రైతును బెదిరించి డబ్బు వసూళ్లకు పాల్పడ్డ వేములవాడ పట్టణానికి చెందిన కొలగాని చందు, ఖమ్మం రమాకాంత్ అనే ఇద్దరు వ్యక్తులను శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఈనెల 23న లింగంపేట శివారులో 216 సర్వే నంబర్ లోని వ్యవసాయ భూమిని చదును చేస్తున్న రైతు వద్దకు వెళ్లి రూ.40వేలు ఇవ్వాలని డిమాండ్ చేయగా, బాధితుని ఫిర్యాదు మేరకు ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందన్నారు. ఇదే కేసులో లింగంపేటకు చెందిన మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



## పొగాకు వాడకాన్ని నియంత్రించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

**సిరిసిల్ల కలెక్టర్ అనురాగ్ జయంతి**


**సిరిసిల్ల, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో పొగాకు ఉత్పత్తుల వాడకం నియంత్రించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన పొగాకు వ్యతిరేక దినోత్సవం నేపథ్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో పొగాకు కంట్రోల్ అంశంపై అదనపు కలెక్టర్ పీ.గౌతమితో కలిసి జిల్లా స్థాయి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పొగాకు వాడకాన్ని నియంత్రించేందుకు నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగకూడదు అనే స్పష్టమైన బోర్డులను ఏర్పాటు చేయాలని, సమీకృత జిల్లా కలెక్టరేట్ మొదలుకొని వేములవాడ ఆలయం, ప్రభుత్వ కార్యాలయాలు, వ్యవసాయ మార్కెట్ యార్డులు ఆసుపత్రులు మండల కార్యాలయాలు, బస్టాండ్ , ఆలయాలు, మార్కెట్, సినిమా థియేటర్లు మొదలగు జన సంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో జూన్ 15 నాటికి పొగాకు తాగకూడదు అనే బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ చివరి నాటికి జిల్లాలోని అన్ని విద్యా సంస్థల్లో పొగాకు వాడకం వల్ల కలిగే కష్టాలను విద్యార్థులకు స్పష్టంగా వివరించాలని, పొగాకు ఉత్పత్తులు వాడకం వ్యతిరేకంగా వ్యాసరచన పోటీలు, వివిధ రకాల పోటీలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న ఇంటర్, డిగ్రీ కళాశాలలో పొగాకు వాడకం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ వైద్యులు ప్రత్యేక సెషన్స్, కాన్సిల్లింగ్ నిర్వహించాలని కలెక్టర్ కోరారు. పొగాకు తాగే అలవాటున్న వ్యక్తులు ఆ అలవాటు మానుకునేలా సహకారం అందించేందుకు జిల్లాలో డీ అడిక్షన్ కేంద్రం, మద్యం పొగాకు వంటి దురలవాట్లు ఉన్న వారి కోసం జిల్లాలో ఏర్పాటు చేసిన డీ అడక్షన్ కేంద్రం వినియోగించుకునేలా విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. ఏ సుమన్ మోహన్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేశ్ కుమార్, డీపీఆర్వో వి.శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి

- సిరిసిల్ల కలెక్టర్ అనురాగ్ జయంతి
- వేములవాడలోని పలు ఫర్టిలైజర్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ

**సిరిసిల్ల, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత విత్తన, ఎరువుల దుకాణ దారులు, వ్యవసాయ శాఖ అధికారు లను ఆదేశించారు. శుక్రవారం వేములవాడ టౌన్ లో మన గ్రోమోర్ సెంటర్, శ్రీ లక్ష్మి ఎరువుల విత్తనాలు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, విక్రయాల నిర్వహణ, రిజిస్టర్లతో పాటు స్టాక్ వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2024 పంటలకు జిల్లాలో అవసరమైన మేర ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగానే స్టాక్ పెట్టుకుని రైతులకు సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నదన్నారు. మన జిల్లాలో సైతం ఎరువుల నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడా కొరత రాకుండా అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన మేర ఎరువుల నిలువలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. దుకాణాల్లో నకిలీ విత్తనాలు అమ్మకూడదని, అమ్మితే కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతులకు సరిపోయే పత్తి విత్తనాలు అందుబాటులో ఉంచాలని, ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తూ రైతులను మోసం చేస్తే పీడీ యాక్ట్ చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, ఏఓ సాయి కిరణ్ తదితరులున్నారు.



ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని ప్రశ్నిస్తూ శుక్రవారం జూబ్లీహిల్స్ డివిజన్‌లో బీజేపీ ధర్నా ఆందోళనకు దిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఉన్న నిందితులందరినీ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కే.భోజిరెడ్డి, ఖైరతాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గడ్డం వెంకట్ స్వామి, బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు పందిర్ల ప్రసాద్, జూబ్లీహిల్స్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ముద్దంగుల శ్రీనివాస్, హైదరాబాద్ సెంట్రల్ బీజేపీ కార్యవర్గ సభ్యులు దండగుల శ్రీనివాస్, జిల్లా లీగల్ సెల్ కో కన్వీనర్ మహిపాల్ రెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షుడు రామాంజనేయులు, శశి శేఖర్, ఖైరతాబాద్ అసెంబ్లీ బీజేవైఎం కో కన్వీనర్ దండగుల శేఖర్, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు రాజకళ, డివిజన్ యువ మోర్చా అధ్యక్షుడు మక్కల నరేశ్, రమాదేవి, రమ్య, మారెమ్మ, శీతల అనిల్ కుమార్, నరసింహ, గోవర్ధన్, సత్యనారాయణ, గిరి, ఆటో శంకర్, శ్రీనివాస్ చారి, కుబేరుడు తదితరులు పాల్గొన్నారు.

**– ఖైరతాబాద్, ప్రజానావ**

## క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**వేములవాడ, ప్రజానావ:** క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ వారి 30 వార్షికోత్సవం పునస్కరించుకొని నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా గ్రామీణ స్థాయి ఇన్విటేషన్ కబడ్డీ టోర్నమెంట్ ను శుక్రవారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా మరణించిన సీనియర్ క్రీడాకారుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం క్రీడాకారులతో కలిసి సరదాగా కబడ్డీ ఆడారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారికి 30వ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తి ముఖ్యం, క్రీడాస్ఫూర్తితో ఆడిన వారే భవిష్యత్‌లో రాణిస్తారన్నారు. విద్యార్థులను పోటీ ప్రపంచంలో పోటీ పడేలా ఉపాధ్యాయులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరకంగా, ఆరోగ్యంగా దృఢంగా ఉండడంతో పాటు మానసికంగా.. ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారని తెలిపారు. మన ప్రాంతంలో కబడ్డీ అంటే నూకలమర్రి, చెక్కపల్లి, సనుగుల.. వాలీబాల్ అంటే రుద్రంగి గుర్తుకు వచ్చేదన్నారు. గతంలో కబడ్డీతో పాటు వాలీబాల్ అడేవాడినని ఆది గత స్మృతులను గుర్తుకు తెచ్చుకున్నారు. రానున్న రోజుల్లో మన ప్రాంతాల్లో రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించడానికి తనవంతు పాత్ర పోషిస్తానని పేర్కొన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వం తరఫున తగిన ప్రోత్సాహం లభించేలా ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. వేములవాడలో త్వరలోనే మినీ స్టేడియం క్రీడాకారులకు అందుబాటులోకి రానుందని చెప్పారు. క్రీడాకారులకు తన వంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, నిర్వాహకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### క్రీడలతో ఆత్మవిశ్వాసం..

క్రీడలతో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ శాస నసభ్యులు అది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో ఈనెల 5 నుంచి 7 వరకు జరిగే అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ కు ఎంపికైన ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రీడాకారులను వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం ఉదయం 7.30గంటలకు జెండా ఊపి సాగనంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని, చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు. జిల్లాలో మాస్టర్ అథ్లెట్స్ అంతర్జాతీయ క్రీడల్లో పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బింగి మహేశ్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేశ్, అన్నారం శ్రీనివాస్, క్రీడాకారులు, రాజన్న సిరిసిల్ల జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ కార్యదర్శి జీ.శేఖర్, జాయింట్ సెక్రెటరీ చింతలపల్లి మునిందర్ రెడ్డి, పెద్దపల్లి కార్యదర్శి కే. మహేందర్ రెడ్డి, అథ్లెట్స్ కమఠం రామానుజమ్మ, నాయిని శంకర్ అబ్దుల్ పఠాన్, లక్ష్మణ్, కమల్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

**సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల, ప్రజానావ:** రాబోయే వానాకాలం లో మన జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని సన్నద్ధం ఉండాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాబోయే వర్షాకాలం సీజన్ సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్ పి గౌతమితో కలిసి జిల్లా స్థాయి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వానాకాలంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి జరక్కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని సన్నద్ధం కావాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో, ప్రతి మున్సిపల్ వార్డులో మీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించాలని , అక్కడ నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జూన్ 7 నాటికి ప్రతి గ్రామం వారీగా, ప్రతి మున్సిపల్ వార్డు వారిగా నీరు నిలువ ఉండే ప్రాంతాల వివరాలు సమర్పించాలని, ప్రతి మంగళ, శుక్ర వారాల్లో డ్రైడే కార్యక్రమంలో వాటర్ లాగిన్ పాయింట్ల మరమ్మతుకు గ్రామీణ ఉపాధి హామీ నిధులు వినియోగించుకొని పనులు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి వారం నీటి నిల్వ ప్రాంతాలను పరిశీలించాలని, నీరు అధికంగా నిలువ ఉన్న ప్రాంతాల్లో యాంటీ లార్వా స్ప్రే చేయాలని, ఆయిల్ బాల్స్ వేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. పట్టణాల్లో ఉన్న మేజర్ డ్రైయిన్లను డీసెల్టింగ్ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో , పట్టణ ప్రాంతాల్లో ఉన్న మహిళా సంఘాలచే అవసరమైన మేర ఆయిల్ బాల్ తయారుచేసి సన్నద్ధం కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అక్కడ అధికంగా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆకస్మికంగా కురిసే భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మానేరు , మూల వాగుల ప్రవాహాలు అంతరాయం కలగకుండా సజావుగా సాగేలా చూడాలని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డెంగ్యూ రాపిడ్ టెస్ట్ లు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లావ్యాప్తంగా కూలిపోయే స్థితిలో ఉన్న పాడైపోయిన భవనాలు, పాతబడిన భవనాలను తొలగించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమం కింద నిల్వ ఉన్న నీరు తొలగించాలని, ఇంటిలో నీరు నిల్వ ఉంచుకోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. గ్రామాల్లో పట్టణాల్లో రెగ్యులర్ ఫాగింగ్ నిర్వహించాలన్నారు. నాలాల పై ఉన్న అక్రమ నిర్మాణాలను ,కట్టడాలను తొలగించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో ఉమారాణి, మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అవినాష్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. ఏ. సుమన్ మోహన్ రావు, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ సర్కిల్ చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ పీ.విద్యాసాగర్ రెడ్డి శుక్రవారం వేములవాడ రాజన్నను కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, కోడెమొక్కును చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి మండపంలో వేదోక్త ఆశీర్వచనం చేయగా, ఆలయ పర్యవేక్షకులు అల్లి శంకర్ లడ్డూ ప్రసాదంతో పాటు స్వామి వారి చిత్రపటం అందజేశారు. వీరివెంట ప్రొటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు ఉన్నారు.

**– వేములవాడ, ప్రజానావ**

## రూ.3వేల డీడీకి రూ.6వేలు వసూలు

- గౌతమ్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో అడ్డగోలు వసూలు
- రాత్రి 12 గం.వరకు డీజేకు అనుమతి



**జూబ్లీహిల్స్, ప్రజానావ:** జూబ్లీహిల్స్ ఫిల్మ్‌నగర్‌లోని గౌతమ్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో స్ట్రీట్ సూపర్ వైజర్ అడ్డగోలుగా డబ్బులు వసూలు చేస్తున్నారని కమిటీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు వారు పోలీస్ కమిషనర్‌తో పాటు ఎమ్మెల్యే, జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్‌కు రూ.3వేలు ఉంటే స్ట్రీట్ సూపర్ వైజర్ మాత్రం రూ.6వేలు వసూలు చేస్తున్నాడని పేర్కొన్నారు. ఇదేంటని అడిగితే బెదిరింపులకు దిగుతున్నాడని వాపోయారు. మరోవైపు రాత్రి 12 గంటల వరకు డీజేకు పర్మిషన్ ఇవ్వడంతో బస్తీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. గతంలోనూ స్ట్రీట్ సూపర్‌వైజర్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసినా అప్పటివరకే చర్యలు తీసుకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఫిల్మ్ నగర్‌లోని 18 బస్తీలకు చెందిన కమిటీ హాళ్లను ఆయా బస్తీలకు మాత్రమే అనుసంధానం చేసేలా చూడాలని వారు కోరారు.




రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోచమ్మ బోనాల మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యుడు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి రైతులు, ప్రజలు పాడి పంటలు, సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు చెప్పారు.

**– చందుర్తి, ప్రజానావ**



ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఎర్ర మంజిల్ కాలనీలో రామకృష్ణ నగర్ పక్కన జరుగుతున్న నిమ్స్ ఎక్స్‌టెన్షన్ పనులతో రామకృష్ణ నగర్ బస్తీకి మంచినీటితో పలు ఇబ్బందులకు గురవుతున్నామని బస్తీ వాసులు తమ సమస్యను ఇటీవల టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే పీ.విజయా రెడ్డికి విన్నవించారు. బస్తీవాసుల విజ్ఞప్తి మేరకు విజయారెడ్డి హైదరాబాద్ కలెక్టర్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ ఆదేశాల శుక్రవారం ఆర్అండ్‌బీ, వాటర్ వర్క్స్, జీహెచ్ఎంసీ, ఎలక్ట్రికల్, ఇతర విభాగాల అధికారులు రామకృష్ణ నగర్ పరిసర ప్రాంతాలను విజయారెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రామకృష్ణ నగర్ బస్తీకి ఎటువంటి సమస్యలు రాకుండా చూస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

**– ఖైరతాబాద్, ప్రజానావ**




# పవన్ కాల్ షీట్ల కోసం ఎదురుచూపు

## హరిహరవీరమల్లు షూటింగ్ పూర్తికి కసరత్తు

టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలు లైన్‌లో పెట్టాడని తెలిసిందే. పవన్ కల్యాణ్ టైటిల్ రోల్ పోషిస్తున్న సినిమాల్లో ఒకటి హరిహర వీరమల్లు . పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి క్రిష్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ పక్కా అని ఇప్పటికే నిర్మాత ఏఎం రత్నం చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇటీవలే ఏపీ ఎన్నికల షెడ్యూల్ ముగియడంతో పవన్ కల్యాణ్ ఎప్పుడెప్పుడు షూటింగ్ అప్‌డేట్ ఇస్తాడా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అభిమానులు. వారి కోసం నెట్టింట ఇంట్రెస్టింగ్ న్యూస్ హల్ చల్ చేస్తోంది. తాజా టాక్ ప్రకారం ఈ మూవీ షూటింగ్‌ను జూన్ 15 నుంచి షురూ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. పవన్ కల్యాణ్ షూటింగ్ మొదలైన వారం తర్వాత చిత్రీకరణలో పాల్గొనబోతున్నాడని సమాచారం. ఈ సినిమాను సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో రిలీజ్ చేసేందుకు రెడీ అవుతున్నారు మేకర్స్. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్లు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ మూవీకి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇప్పటికే లాంఛ్ చేసిన హరిహర వీరమల్లు పోస్టర్లు, గ్లింప్స్ వీడియోలు సినిమాపై అంచనాలు అమాంతం పెంచుతున్నాయి. ఈ మూవీ 2 పార్టులుగా రానుండగా.. ఏఎం రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఏ దయాకర్ రావు నిర్మిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం హరిహరవీరమల్లు అండ్ టీంపై వచ్చే హై ఆక్టేన్ యాక్షన్ సీన్లను ఇప్పటికే రామోజీ ఫిలింసిటీలో చిత్రీకరించారు. పవన్ కల్యాణ్ ఓజీ, ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాల్లో కూడా నటిస్తున్నాడు.

# కథాకథనం లోపించిన.. గ్యాంగ్ ఆఫ్ గోదావరి



కొన్ని నెలలుగా మూతపడిన థియేటర్ల తలుపులు మళ్లీ తెరచుకునేలా ఈ వారం మూడు సినిమాలు ప్రేక్షకుల ముందుకొచ్చాయి. అందులో గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి ఒకటి. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి రావడం... విష్వక్‌సేన్ కథానాయకుడిగా నటించిన సినిమా కావడంతో విడుదలకి ముందే సినిమా ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించింది. రచయిత కృష్ణచైతన్య దర్శకత్వం వహించడంతో పాటు... ప్రచార చిత్రాలూ ప్రేక్షకుల్ని ప్రత్యేకంగా ఆకర్షించాయి. ఎదగడం మన హక్కు అని నమ్మిన ఓ యువకుడు లంకల రత్నాకర్ (విష్వక్ సేన్). తండ్రి చెప్పిన ఆ మాటని చిన్నప్పుడే బాగా ఒంటబట్టించుకుంటాడు. తనలోని మనిషిని పక్కనపెట్టి, ఎదుటి వాళ్లని వాడుకోవడమే పనిగా పెట్టుకుంటాడు. చిన్నచిన్న దొంగతనాలు చేసే రత్నాకర్ ... స్థానిక ఎమ్మెల్యే దొరసామి (గోపరాజు రమణ)కి కుడిభుజంగా మారతాడు. దొరసామి, నానాజీల మధ్య నడుస్తున్న రాజకీయ వైరంలోకీ తలదూర్చుతాడు. ఆ రాజకీయం అతన్ని ఎక్కడిదాకా తీసుకెళ్లింది? అతను కోరుకున్నట్టు ఎదిగాడా, లేదా? లంకల్లోని పగ అతన్ని ఎలా వెంటాడింది? బుజ్జి(నేహాశెట్టి), రత్నమాల (అంజలి) లతో రత్నాకర్‌కు ఉన్న సంబంధం ఏమిటి? తదితర విషయాలు.. ఇందులో ఉన్నాయి. గోదావరి నేపథ్యంలో సినిమా అనగానే పచ్చటి పల్లెసీమలు, ప్రశాంతమైన వాతావరణమే గుర్తొస్తుంది. ఇప్పటివరకు మన సినిమాల్లో ఎక్కువగా చూపించింది అదే. కృష్ణచైతన్య మాత్రం కాస్త భిన్నంగా ఎరుపెక్కిన గోదావరిని ఈ సినిమాలో చూపించారు. అక్కడి రాజకీయాలు, ఆధిపత్య పోరు, లంక గ్రామాల్లోని పగ, ప్రతీకారాలతో ఓ యువకుడి ప్రయాణాన్ని ముడిపెడుతూ కథని మలిచారు. అక్కడక్కడా రంగస్థలం ఛాయలు కనిపించే ఈ కథ పరిధి గోదావరి అంతా విస్తృతంగానే వుంటుంది. ప్రతీ పాత్రకీ దానిదైన ఓ ప్రయాణంతో స్క్రిప్ట్‌ని రాసుకున్నాడు దర్శకుడు. కానీ విష్వక్ సేన్, అంజలి పాత్రలు మినహా మిగతా ఏ పాత్రలూ ప్రభావం చూపించవు. గాఢత, భావోద్వేగాలే ఇలాంటి కథలకు బలం. కానీ ఇందులో చాలా సన్నివేశాలు మరీ ఎక్కువ నాటకీయతతో సాగడం.. ప్రతినాయకుడి పాత్రల్లో బలం లేకపోవడం.. కథానాయిక నేహాశెట్టి పాత్ర కూడా పెద్దగా ప్రభావం చూపించేలా లేకపోవడంతో ఆశించిన భావోద్వేగాలు పండలేదు. రాజకీయ క్రీడలో భాగంగా కథానాయకుడు వేసే ఎత్తులు పైఎత్తులు చాలానే ఉంటాయి. వాటిని మరింత ఉత్కంఠభరితంగా తెరకెక్కిస్తే బాగుండేది. ఇంత గాఢమైన కథని, నేపథ్యాన్ని ఆవిష్కరిస్తున్నపుడు ప్రతినాయకుల్ని మరీ అంత బలహీనంగా చూపించడం కథకు ఏమాత్రం అతకలేదు. లంక గ్రామాల్లో కత్తి పట్టే సంప్రదాయంతో సన్నివేశాల్ని మొదలుపెట్టిన దర్శకుడు వేగంగానే కథా ప్రపంచంలోకి తీసుకెళ్లారు. కథానాయకుడిని మాస్‌గా ఆవిష్కరించిన తీరు, పోరాటాలు, అంజలి పాత్ర ప్రయాణం ప్రథమార్ధానికి ఆకర్షణగా నిలుస్తాయి. కథానాయకుడి పాత్రలో మాస్ కోణం, అతని వ్యక్తిత్వం వరకూ సమస్యలేమీ లేకపోయినా... ఆ పాత్ర ఎదుగుదల చూపెట్టిన తీరే మరీ సినిమాటిక్‌గా అనిపిస్తుంది. ఓ ఎమ్మెల్యేని కిడ్నాప్ చేయడం, మరో ఎమ్మెల్యేని చంపి నదిలోకి విసిరేయడం వంటి సన్నివేశాలే అందుకు ఉదాహరణ. ద్వితీయార్థం సినిమాలో నదిలో సాగే ఓ సన్నివేశం బాగుంది. చివర్లో తండ్రీ, కూతుళ్ల బంధం నేపథ్యంలో భావోద్వేగాల్ని పండించే ప్రయత్నం చేసినా అదేమీ ప్రభావం చూపించలేదు.

## తండ్రిని తలచుకుంటూ.. మహేశ్ ఎమోషనల్ పోస్ట్



తెలుగు చిత్ర పరిశ్రమ స్థాయిని పెంచిన నటుడు కృష్ణ. అర్ధ శతాబ్దం పాటు తన సత్తా చాటిన ఈ లెజెండరీ నటుడి జయంతి నేడు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా సెలబ్రిటీలు, అభిమానులు ఆయన్ని గుర్తుచేసుకుంటూ పోస్ట్‌లు పెడుతున్నారు. ఇక తన తండ్రిని తలచుకుంటూ మహేశ్ బాబు ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'పుట్టినరోజు శుభాకాంక్షలు నాన్న. మిమ్మల్ని ప్రతి క్షణం మిస్ అవుతున్నాను. నా ప్రతి జ్ఞాపకంలోనూ మీరు ఎప్పటికీ జీవించే ఉంటారు' అంటూ కృష్ణ యంగ్ లుక్‌లో ఉన్నప్పటి ఫొటోను మహేశ్‌బాబు పంచుకున్నారు. హీరో సుధీర్ బాబు కూడా కృష్ణను తలచుకుంటూ పోస్ట్ పెట్టారు. 'హ్యాపీ బర్త్‌డే మామయ్య. మీ పక్కన కూర్చొని 'హరోం హర' చూడాలనుంది. నేను ఇలాంటి యాక్షన్ సినిమాలో నటించాలని మీరు ఎప్పుడూ ప్రోత్సహించేవారు. ఈ సినిమా మీకోసమే చేశాను. మీరు గర్వపడేలా చేస్తానని హామీ ఇస్తున్నాను' అని రాసుకొచ్చారు. అశోక్ గల్లా కథానాయకుడిగా రూపొందుతోన్న చిత్రం 'దేవకీ నందన వాసుదేవ'. ఈ సినిమాలోని రెండో పాటను కృష్ణ జయంతి సందర్భంగా విడుదల చేశారు. 'జై బోలో కృష్ణ' అంటూ సాగే ఈ పాటను ఆయనకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.



# తమిళంలో బిజీగా కీర్తి సురేశ్

సౌత్ ఇండియా స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ గురించి ప్రత్యేకంగా సినీ ప్రేమికులకు పరిచయం చేయాల్సిన అవసరం లేదు. నేను శైలజతో తెలుగు ఇండస్ట్రీలోకికి ఎంట్రీ ఇచ్చి అనతికాలంలోనే స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకుంది. ఇక గత ఏడాది దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ భామ ప్రస్తుతం తెలుగు సినిమాలకు బ్రేక్ ఇచ్చేసి వరుసగా తమిళంతో పాటు బాలీవుడ్ సినిమాలు చేస్తుంది. ఇప్పటికే హిందీ నటుడు వరుణ్ ధావన్‌తో ఒక సినిమా చేస్తున్న ఈ భామ తాజాగా 'రఘు తాతా' అంటూ ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఈ సినిమాకు సుమన్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ నుంచి రీసెంట్‌గా టీజర్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ విడుదల తేదీని అనౌన్స్ చేశారు మేకర్స్. ఈ సినిమాను స్వాతంత్ర్య దినోత్సవం కానుకగా ఆగష్టు 15న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. అయితే అదే రోజు తెలుగులో అల్లు అర్జున్ పుష్ప విడుదల కానుంది. దీంతో ఆగష్ట్ 15న రెండు పెద్ద సినిమాలు పోటి పడనున్నట్లు తెలుస్తుంది. ఇక రఘు తాతా టీజర్ చూస్తే.. నేషనల్ క్యాడెట్ కార్ప్స్ లో క్యాడెట్ శిక్షణ పొందుతున్న కీర్తి సురేష్ పాత్రతో టీజర్ ప్రారంభమవుతుంది. అయితే ఔఅఅ మాస్టర్ హిందీలో శిక్షణ ఇస్తుండగా.. నాకు హిందీ రాదు తమిళంలో చెప్పండి సార్ అంటూ కీర్తి సురేష్ చెబుతుంది. దీంతో ఈ చిత్రం తమిళ ప్రజలపై హిందీని రుద్దడం చుట్టూ తిరుగుతున్నట్లు తెలుస్తుంది. ఒక సన్నివేశంలో హిందీ పరీక్ష రాస్తేనే ఉద్యోగంలో ప్రమోషన్ వస్తుంది అంటే దానిని కీర్తి సురేష్ తిరస్కరించడం చూడవచ్చు. 'సలార్' తో సక్సెస్ అందుకున్న హోంబలే ఫిల్మ్స్ బ్యానర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. ఎంఎస్ భాస్కర్, రవీంద్ర విజయ్, దేవదర్శిని, రాజీవ్ తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. షాన్ రోల్డన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు.



## దేవకీ నందన వాసుదేవ నుంచి సాంగ్ రిలీజ్

టాలీవుడ్ యాక్టర్ అశోక్ గల్లా కాంపౌండ్ నుంచి వస్తున్న సినిమా దేవకీ నందన వాసుదేవ. గుణ 369 ఫేం అర్జున్ జంధ్యాల డైరెక్ట్ చేస్తున్నాడు. 2 ప్రాజెక్టుగా వస్తోన్న ఈ మూవీ నుంచి ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం సెకండ్ సింగిల్ జై బోలో కృష్ణ సాంగ్ లాంఛ్ చేశారు. రఘురామ్ రాసిన ఈ పాటను భీమ్స్ సిసిరోలియో కంపోజిషన్‌లో స్వరాగ్ కీర్తన్ పాడాడు. ఈ మూవీకి జాంబిరెడ్డి ఫేం ప్రశాంత్ వర్మ కథనందిస్తున్నాడు. మేకర్స్ ఫస్ట్ యాక్షన్ వీడియోలో.. బురదలో జరిగ్గే ÷ట్ సన్నివేశంతో కట్ చేసిన ఫస్ట్ యాక్షన్ సీక్వెన్స్ ఇప్పటికే సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తూ.. సూపర్ బజ్ క్రియేట్ చేస్తోంది. యూనిక్ కథాంశంతో తెరకెక్కుతన్న ఈ సినిమాలో అశోక్ గల్లా మాస్ అవతార్‌లో కనిపించబోతున్నట్టు డైరెక్టర్ టీజర్‌తో క్లారిటీ ఇచ్చేశాడు. ఈ మూవీని నల్లపనేని యామిని సమర్పణలో లలితాంబికా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సోమినేని బాలకృష్ణ తెరకెక్కిస్తున్నారు. సాయి మాధవ్ బుర్రా సంభాషణలు అందిస్తున్నాడు. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. నీ బిడ్డకు మరణగండం.. లేదా అతని చేతిలో మరొకరికి మరణం అనే డైలాగ్స్‌తో సాగే టీజర్ సినిమాపై ఇప్పటికే క్యూరియాసిటీ పెంచుతోంది.

## కోట కోచింగ్‌లపై మరో సీరిస్




ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ప్లిక్స్ వేదికగా వచ్చిన వెబ్ సిరీస్‌లలో ప్రేక్షకుల మనసు గెలుచుకున్న సిరీస్ 'కోట ఫ్యాక్టరీ'. ఉన్నత చదువులు, ఉద్యోగాల కోచింగ్‌కు ప్రసిద్ధిగాంచిన రాజస్థాన్ కోటాలో ఉన్న విద్యార్థుల జీవితాల ఆధారంగా వచ్చిన ఈ వెబ్ సిరీస్ విడుదలైన నాటి నుంచే మంచి టాక్ తెచ్చుకుంది. ఇప్పటికే ఈ సిరీస్ నుంచి రెండు సీజన్‌లు విడుదల కాగా తాజాగా మూడో సీజన్ అనౌన్స్‌మెంట్ ఇచ్చింది నెట్‌ప్లిక్స్. 'కోట ఫ్యాక్టరీ' 3వ సీజన్ 20 జూన్ నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు వెల్లడించింది. ఇక పంచాయత్ వెబ్ సిరీస్ ఫేమ్ జితేంద్ర కుమార్ ఇందులో టీచర్‌గా నటించగా.. వైభవ్(మయూర్ మోర్) లీడ్ రోల్‌లో నటించాడు. ఐఐటీలో సీటు కోసం కోటా లో వైభవ్(మయూర్ మోర్) పడిన ఇబ్బందులను ఆధారంగా ఈ వెబ్ సిరీస్ వచ్చింది. సౌరభ్ కన్నా రూపొందించిన ఈ వెబ్ సిరీస్‌కు రాఘవ్ సుబ్బు దర్శకత్వం వహించారు. అహ్సాస్ చన్నా, మయూర్ మోర్, రేవతి పి÷–లళై తదితరులు ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# విమర్శకులకు అభివృద్ధే మా సమాధానం

- దశాబ్ది ఉత్సవాల్లో అభివృద్ధిని గమనించండి
- విమర్శలు చేసే వాళ్లు ఇతర రాష్ట్రాల్లో అభివృద్ధి చూపాలి
- కాంగ్రెస్, బీజేపీల తీరుపై మండిపడ్డ వేముల



**నిజామాబాద్, ప్రజానావ:** నిజామాబాద్ లాంటి పట్టణంలో ఐటి సెంటర్‌తో పాటు, పరిశ్రమలకు అవకాశం ఏర్పడింది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వం వల్లనే అని మాజీ మంత్రి వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. భారీ పరిశ్రమలొచ్చి లక్షలాది మందికి ఉద్యోగాలు వచ్చాయని, పల్లె, పట్టణాలు ప్రగతి సాధించాయని అన్నారు. దశాబ్ది ఉత్సవాల వేళ తెలంగాణ ఏం సాధించిందో అని అడిగే వారికి అభివృద్ధితో సమాధానం చెబుతామని అన్నారు. తమను విమర్శిస్తున్న వారు తాముచేసిన అభివృద్ధిని కూడా ప్రస్తావించాలని అన్నారు. దండుగన్న వ్యవసాయం పండుగైందని నిరూపించామని వివరించారు. తెలంగాణలో ధాన్యం దిగుబడులు పెరగడానికి కెసిఆర్ తీసుకున్న నిర్ణయాలే కారణమని అన్నారు. ఈ ఎన్నికల ఫలితాల్లో హంగ్ ఏర్పడాలని కోరుకుంటున్నామని, బిఆర్ఎస్ నిర్ణయాత్మక పాత్ర పోషించాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. ఎంపి ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటబోతున్నది చెప్పారు. కేసీఆర్ ప్రధానమంత్రి కావలన్నదే ప్రజల ఆకాంక్ష అని వెల్లడించారు. అప్పుడే ఆయన సారథ్యంలోనే అన్ని రాష్ట్రాల్లో తెలంగాణలో అనుసరించిన పథకాలు అమలవుతాయన్నారు. కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. తాము చేసిన అభివృద్ధిని కొనసాగిస్తే సమస్యలు రావని అనానారు. బిజెపి పాలనలో ఉన్న రాష్ట్రాల్లో ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పథకం చూపాలన్నారు. సంపద పెంచడం, పేదలకు పంచడమే కేసీఆర్‌కు మాత్రమే చేసి చూపారని అన్నారు. దేశాన్ని అధోగతి పాలు చేస్తున్న మోదీకి అభివృద్ధి గురించి ఏం తెలుసని అన్నారు. సొమ్ము రాష్ట్రాలది, సోకు మోదీది అన్నట్లుగా మారిందన్నారు. పిల్లలు తాగే పాలపైనా జీఎస్టీ విధించిన ఘనుడు మోదీ. ఈ ఎన్నికల్లోనూ చెడుపై మళ్లీ మంచే గెలవాలి. బిఆర్ఎస్ గెలుపే తెలంగాణకు నిజమైన పండుగ కావాలన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత రైతులకు 24 గంటల ఉచిత కరెంటొచ్చిందని, ఇంటింటికీ నల్లాల ద్వారా మిషన్ భగీరథ నీళ్లొచ్చాయని అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు బాగుపడ్డాయని, ఆ చెరువుల్లో చేపలు పెరుగుతూ మత్స్యకారుల జీవితాల్లో వెలుగొచ్చిందని, గొర్రెల సంపదతో గొల్ల కురుమల వాకిళ్లు కళకళలాడాయని వివరించారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా పేదింటి ఆడపిల్లల పెండ్లిళ్లు జరిగాయని తెలిపారు. ఎంపీ అర్వింద్ జిల్లాకు పట్టిన చీడ అని, కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణ అభివృద్ధిని పట్టించుకోకుండా విమర్శలు చేయడం పనిగా పెట్టుకున్నారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చర్చకు తాము సిద్ధమని అన్నారు. కెసిఆర్ మాత్రమే రాష్ట్రానికి, దేశానికి దిశా నిర్దేశం చేయగల నాయకుడని అన్నారు.



# ఏసీబీ వలలో లంచావతారులు

**నలుగురు నీటి పారుదల శాఖ అధికారుల అరెస్ట్**
**ఓ అధికారి కోసం రాత్రంతా గాలించి పట్టివేత**

**ఖైరతాబాద్, ప్రజానావ:** నీటిపారుదల శాఖలో నలుగురు అధికారులు అవినీతి నిరోధక శాఖకు పట్టుబడ్డారు. ఓ దస్త్రం ఆమోదానికి సంబంధించి రంగారెడ్డి జిల్లా ఎస్ఈ కార్యాలయంలో రూ.లక్ష లంచం తీసుకుంటుండగా రంగారెడ్డి జిల్లా ఈఈ భన్సీలాల్, ఏఈలు కార్తీక్, నిఖేశ్‌లను అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇదే సమయంలో లంచం డిమాండ్‌కు సంబంధించి కీలక అధికారి ఒకరు త్రుటిలో తప్పించు కోవడంతో అర్ధరాత్రి వరకు హైడ్రామా కొనసాగింది. ఆయన్ని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించిన అధికారులు పొద్దుపోయే వరకు సోదాలు కొనసాగించారు. సుమారు 4 గంటలు శ్రమించి నాలుగో వ్యక్తిని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. నలుగురిని అదుపులోకి తీసుకుని నాంపల్లి ఏసీబీ కార్యాలయానికి తరలించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం... నీటిపారుదల శాఖ రంగారెడ్డి జిల్లా ఎస్ఈ కార్యాలయం అధికారుల్ని ఓ దస్త్రం ఆమోదం కోసం ఓ వ్యక్తి ఆశ్రయించారు. ఇక్కడే ఈఈగా పనిచేస్తున్న భన్సీలాల్, ఏఈలు కార్తీక్, నిఖేశ్ ముగ్గురూ రూ. 2.5లక్షలు లంచం ఇస్తే ఆమోదిస్తామని డిమాండ్ చేసినట్లు తెలిసింది. అంగీకరించిన వ్యక్తి తొలుత రూ. 1.5 లక్షలు ముట్టజెప్పారు. ఇంకో రూ.లక్ష ఇవ్వాల్సి ఉంది. దీన్ని గురువారం సాయంత్రం ఈఈ కార్యాలయంలోనే తీసుకుంటామని అధికారులు చెప్పారు. ఈలోపు బాధితుడు ఏసీబీకి ఫిర్యాదు చేయడంతో వారు నిఘా పెట్టారు. నీటిపారుదల శాఖ అధికారులు రాత్రి 8 గంటల సమయంలో రూ.లక్ష లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఇదే సమయంలో లంచం తీసుకోవడంలో కీలకపాత్ర పోషించిన అధికారి అప్పుడే అక్కడి నుంచి వెళ్లిపోయారు. సుమారు 4 గంటల పాటు ఆయన ఆచూకీ కోసం శ్రమించిన ఏసీబీ అధికారులు ఎట్టకేలకు పట్టుకున్నారు. అలాగే నాంపల్లిలోని నీటిపారుదల శాఖలో ఏసీబీ సోదాలు ముగిశాయి. నలుగురు నిందితులను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వారిని నాంపల్లి ఏసీబీ కార్యాలయానికి తరలించారు. నాంపల్లిలోని రెడ్‌హిల్స్ ఉన్న నీటిపారుదల శాఖ ఆఫీసులో గురువారం రాత్రి ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లా ఈఈ భన్సీలాల్, ఏఈలు కార్తీక్, నికేశ్‌లు లంచం తీసుకుంటుంగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కీలక అధికారి పరారీ కావడంతో అర్ధరాత్రి వరకు హైడ్రామా కొనసాగుతున్నది. రాత్రి నాలుగు గంటలపాటు శ్రమించి నాలుగో వ్యక్తిని అధికారులు పట్టుకున్నారు.

# రుణమాఫీ పేరుతో మోసం చేశారు

**ఆదిలాబాద్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల శంకర్**

**ఆదిలాబాద్, ప్రజానావ:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రుణమాఫీ పేరుతో మరోసారి మోసం చేసిందని ఆదిలాబాద్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే పాయల శంకర్ విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వక పోగా నిరుద్యోగు లకు భృతి ఇవ్వలేదన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కట్టించలేదన్నారు. ఫసల్‌భీమా కింద డబ్బులు రాకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. అలాగే ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమల్లో చిత్తశుద్ధి లేదన్నారు.



ఆర్థికంగా రాష్ట్రం దివాళా తీసిన క్రమంలో ఇప్పటికే జీతాలకు, పెన్షన్లకు కష్టంగా మారింది. పథకాల అమలు కూడా భారంగా మారబోతున్నది. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు కూడా ఆర్థికంగా ఇరుకున పెట్టేవే. ఈ క్రమంలో దుబారా పథకాలను పక్కన పెట్టే నిర్ణయాలను రేవంత్ సర్కార్ తీసుకోవాలి. ఈ క్రమంలో పథకాలను సమీక్షించుకుని కఠిన నిర్ణయాలతో ముందుకు సాగాలి.






# గుదిబండ పథకాలను సమీక్షించాలి

## ఆర్థికంగా దెబ్బతీస్తున్న వాటిని సంస్కరించాలి

## ఆరు గ్యారెంటీలు కూడా ఆర్థికంగా ఇరుకున పెట్టేవే!

**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణలో జిల్లాల విభజన, కొత్త జిల్లాల ఏర్పాటు ఆర్థికంగా భారంగా మారింది. అలాగే అడ్డదిడ్డంగ ఆమారింది. 10 జిల్లాలు ఉన్న తెలంగాణను పాలనా వికేంద్రీకరణలో భాగంగా 33 జిల్లాలో చేశారు. దేశంలో ఇంతటి అరుదైన నిర్ణయం తెలంగాణలో మాత్రమే జరిగింది. ఆశలను కల్పించడం వేరు.. వాటిని సాకారం చేయడం వేరు. తెలంగాణ కలను సాకారం అయిన సందర్భంలో జిల్లాల విభజన అన్నది పద్ధతి ప్రకారం జరగలేదు. ఇలా అనేక విషయాలను సమీక్షించుకుంటే తప్ప ముందుకు సాగడం కష్టం. ఒక్కో మెట్టు ఎక్కుతూ ఒక్కో హామీని సాకారం చేసే దిశగా అడుగులు వేస్తూనే, ఆర్థికంగా నిలదొక్కుకోగలగాలి. ప్రజలు భాగస్వాములైతే తెలంగాణ పురోభివృద్ధి లో కీలకం కానుంది. ఇక మరో విశేషమేమంటే సమైక్య రాష్ట్రం అవసరాలకు అనుగుణంగా రూపొందించిన అనేక పథకాలను, చట్టలాను మార్పు చేసుకుంటే తెలంగాణ అస్తిత్వానికి అనుగుణంగా సాగగలదు. పేదలు కూడా గౌరవంగా బతికేలా అందరికీ ఇళ్లు కట్టించే ఆలోచన మంచిదే. అయితే ప్రజలు స్వయం సమృద్ధితో ఎదిగిలే పథకాలు రూపొందించాలి. రెండు పడకగదుల ఇళ్లు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మందిలో కొత్త ఆశలు చిగురింపజేశాయి. అయితే అది సాకారం కాలేదు. ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు అలా కాకుండా చూసుకోవాలి. ఇదే సందర్భంలో గత తొమ్మిదిన్నరేళ్లలో తీసుకున్న నిర్ణయాలను సమీక్షించుకునే తరుణం ఇది. అనేక పథకాలు గుదిబండగా ఉన్నాయి. ఆర్థికంగా దెబ్బతీస్తున్న పథకాలను సమీక్షించుకోవాలి. లేకుంటా ఖజానాపై తీవ్ర ప్రభావం పడనుంది. అలాగే దండగ మారి పథకాలను సమీక్షించుకోవాలి. కిలో రూపాయి బియ్యం పథకం తక్షణం సవరించాలి. కొత్త కార్డుఉల ఇచ్చే ముందు పాతకార్డుల్లో ఎంతమంది అర్హులో తేల్చాలి. అలాగే కిలో బియ్యం పథకాన్ని సమీక్షించి కనీసం కిలో ఐదుతో ప్రారంభించాలి. అలాగే రైతుబంధు నుంచి అనర్హులను కూడా తొలగించాలి. పెన్షన్ స్కీమ్‌ను 60 ఏళ్లనుంచే మొదలు పెట్టేలా కొనసాగించాలి. అందులోనూ అనర్హులను గుర్తించే ప్రక్రియ చేపట్టాలి. లేకుంటే ఇవన్నీ కూడా ఖజానాపై తీవ్ర ప్రభావం చూపుతాయి. పేదలకు ఉచిత విద్యను అందించే క్రమంలో ఆరోగ్యశ్రీ ని అందుబాటులోకి తేవడం మంచిదే అయినా..క్షేత్రస్థాయిలో ఆస్పత్రులను కూడా బలోపేతం చేయాలి. గతంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పునరుద్ధరించి పటిష్టం చేయాలి. చేపట్టిన పనిని చివరి వరకు వదలకుండా చేసే ధైర్యం, స్థయిర్యం ఉన్న సిఎంగా రేవంత్ పేరు తెచ్చు కోవాలి. ఆర్థిక సంస్కరణల్లోనూ ముందుండాలి. ఈ సారి కూడా రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి వచ్చింది. అందుకు తగ్గట్టుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయితే పంటల కొనుగోళ్లలో జాప్యం కారణంగా రైతులు నష్టపోతున్నారు. ఇవన్నీ సమీక్షించుకుంటేనే ప్రజలకు మేలు చేసిన వారు అవుతారు. విత్తనాల కోసం పోరాడుతున్న వారికి స్వాంతన కలిగేలా తక్షణ చర్యలకు దిగాలి.

# ఉద్యోగుల జీవితాలతో చెలగాటం

- కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దుపై మౌనం
- ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోని వైనం
- ఉద్యోగులకు లేని పెన్షన్ ప్రజాప్రతినిధులకు ఎందుకు ?



**న్యూఢిల్లీ, మే 31 :** కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్) రద్దు కోరుతూ ప్రభుత్వోద్యోగులు ఉద్యమం దేశవ్యాప్తంగా ఆందోళనచేస్తున్నా పట్టించుకోని మొద్దు నిద్రలో ప్రభుత్వాలు ఉన్నాయి. కనీసం తెలుగు రాష్ట్రాల్లో అయినా ఈ సమస్యకు పరిష్కారం కనుగొని ఉంటే బాగుండేది. ఇందులో టీచర్లు కూడా ఉన్నారు. దేశానికి దిశానిర్దేశం చేస్తున్న టీచర్లకు మన్నశ్శాంతి లేకుండా పాఠాలు చెప్పడం సాధ్యమా అన్నది ఆలోచన చేయాలి. 2004 జనవరి 1 నుంచి నూతన పెన్షన్ పథకం పేరుతో సిపిఎస్‌ను అమల్లోకి తెచ్చింది. అనంతరం యుపిఎ-1 సర్కారు పిఎఫ్ఆర్‌డిఎకి చట్టబద్ధత కల్పించారు. ప్రజాప్రతినిధులకు పెన్షన్లు, సౌకర్యాలు కల్పించుకుంటున్న దశలోఉద్యోగుల పట్ల నిర్దయగా వ్యవహరించడం ఎంతవరకు సమంజమో ఆలోచన చేయడం లేదు. సిపిఎస్ రద్దు కోరుతూ అఖిల భారత స్థాయిలో ఇప్పటికే తీవ్రస్థాయి లో సమ్మెలు జరిగాయి. సిపిఎస్ పరిధిలో దేశ వ్యాప్తంగా 56 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. రాష్ట్ర స్థాయిలో ఐక్య ఉద్యమాలు జోరందుకున్నాయి. వివిధ స్థాయిల్లో ధర్నాలు, సదస్సులు, చలో అసెంబ్లీ తదితర రూపాల్లో ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక సంఘాలు తమ భవిష్యత్తుపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాయి. ఉద్యోగులు రిటైరయ్యాక గౌరవ ప్రదంగా కనీస జీవనం సాగించడానికి ప్రభుత్వాలు పూచీ పడటం కనీస ధర్మం. సుప్రీం కోర్టు సైతం అదే చెప్పింది. పెన్షన్ అనేది సామాజిక భద్రతాంశం. ఖజానాకు భారం అన్న పేరుతో దాన్ని ప్రభుత్వాలు వదిలించు కోవాలను కోవడం సరికాదు. ఉద్యోగుల ఆందోళనల ఫలితంగా కేంద్రం గ్రాట్యుటీ ఉత్తర్వులిచ్చింది. ఎపి సైతం గ్రాట్యుటీ, కుటుంబ పెన్షన్‌కు అవకాశం కల్పించినా ఉద్యోగులు దాచుకున్న మొత్తాన్నీ తిరిగి ఇవ్వాలని మెలిక పెట్టింది. సిపిఎస్ రద్దు కోసం ఉద్యోగులు ఐక్య ఉద్యమాలు నిర్మించినప్పుడే ప్రభుత్వాలు దిగి వస్తాయని ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి. ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇరు రాజధానుల్లో వరుసగా నిరసన ప్రదర్శనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం తప్ప చేసిందేమీ లేదు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల పోరాటాలు అణచివేయడం తప్ప సమ్యలను పరిష్కరించాలన్న చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదు. వీంతా బలమైన ఐక్యసంఘటనలుగా ఏర్పడి పోరాడుతూనే ఉన్నారు. సిపిఎస్ అమల్లోకొచ్చి దశాబ్దంన్నర కావస్తోంది. ప్రస్తుతం ఎపిలో అధికార, ప్రతిపక్షాలుగా ఉన్న టిడిపి, వైసిపిలు దానికి అనుకూలంగా నిలిచాయి. 2004 సెప్టెంబర్ నుంచే ఆంధప్రదేశ్‌లో వైఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో చట్టం తెచ్చి మరీ సిపిఎస్‌ను అమల్లో పెట్టింది. వామపక్షాలు అధికారంలో ఉన్న కేరళ, త్రిపుర, బెంగాల్‌లో మాత్రమే అప్పుడు సిపిఎస్ అమలు కాలేదు. సిపిఎస్ అనేది ఉద్యోగులకు ఏ మాత్రం భరోసా లేని గందరగోళ వ్యవహారం. ఉద్యోగుల జీతాల్లో నెలకు పదిశాతం మినహాయించుకొని అంతే మొత్తంలో ప్రభుత్వం తన వాటాను జత చేస్తుంది. వాటితో ఉద్యోగులు రిటైరయ్యాక పెన్షన్ ఇస్తారు. పెన్షన్ ఎంత వస్తుందో తెలీదు. కనీస సమాచారం ఇచ్చే కార్యాలయం రాష్ట్రంలో లేదు. పైపెచ్చు సిపిఎస్ నిధులను షేర్ మార్కెట్‌లో పెడతారని సమచారం. ప్రపంచ ఆర్థిక మాంద్యం నేపథ్యంలో ఏ క్షణం షేర్ మార్కెట్ పుంజుకుంటుందో ఏ క్షణం కుప్పకూలుతుందో తెలీదు. రిటైరయ్యాక ఉద్యోగులు దాచుకున్న సొమ్మును తీసుకోవాలంటే 30 శాతం ఆదాయపన్ను కట్టాలనడం మరీ దారుణం. సిపిఎస్ పర్యవసానాలు ఇంత ఘోరంగా ఉన్నందునే ఉద్యోగుల్లో అంతకంతకూ ఆందోళనలు పెల్లుబుకుతున్నాయి. వీటిపై దృష్టి సారించి ఓ నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత కేంద్రానిదే.



# సర్వాంగ సుందరంగా ట్యాంక్‌బండ్

## దశాబ్ది ఉత్సవాల కోసం మెరుగులు

**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ పరిసరాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఆ ప్రాంతాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలు, పూల మొక్కలతో అలంకరిస్తున్నారు. జూన్ 2న ఉదయం సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జాతీయ జెండా ఆవిష్కరణ, ఇతర కార్యక్రమాలు ఉంటాయి. సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై దశాబ్ది అవతరణ దినోత్సవాలు వైభవంగా నిర్వహిస్తారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు హాజరవుతారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా ప్రత్యేక అతిథిగా వస్తున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన కళాబృందాలతో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు. గ్రామీణ కళారూపాలతో ప్రదర్శనలు ఇవ్వనున్నారు. ప్రధాన వేదికపై పలు శాస్త్రీయ, జానపద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహి స్తారు. రాష్ట్ర అధికారిక గీతం 'జయజయహే తెలంగా ణ'పై పోలీసు సిబ్బంది ప్రదర్శన చేపడతారు. ఉత్సవాలకు పెద్దఎత్తున ప్రజలు హాజరయ్యే అవకాశం ఉండటంతో భద్రత, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ క్రతువులో రహదారులు, భవనాలు, బల్దియా, హెచ్ఎండీఏ, జలమండలి, విద్యుత్తు, పర్యాటక, సమాచార, అగ్నిమాపక, పోలీసు తదితర శాఖలు నిమగ్నమయ్యాయి. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు అందుబాటులో ఉంటాయి.

www.prajanaava.in || హైదరాబాద్ శనివారం, జూన్ 1, 2024 || ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

# మెగా టోర్నీకి టీమిండియా రెఢీ

## నేడు బంగ్లాదేశ్‌తో వార్మప్ పోరు



**న్యూయార్క్:** టీ20 ప్రపంచకప్ కోసం టీమిండియా ఇప్పటికే సాధన ప్రారంభించిన విషయం తెలిసిందే. అమెరికా, వెస్టిండీస్‌లు సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న 9వ టీ20 వరల్డ్‌కప్ ఫేవరెట్ జట్లలో టీమిండియా ఒకటిగా బరిలోకి దిగుతోంది. మెగా టోర్నీలో భారత్ తన తొలి మ్యాచ్‌ను జూన్ 5న ఐర్లాండ్‌తో ఆడనుంది. కాగా, ఈ మ్యాచ్ కంటే ముందు టీమిండియా ఒక వార్మప్ పోరులో తలపడనుంది. బంగ్లాదేశ్‌తో శనివారం ఈ మ్యాచ్ జరగనుంది. వరల్డ్‌కప్‌నకు ముందు భారత్ ఆడే ఏకైక మ్యాచ్ ఇదే కావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. సుదీర్ఘ కాలంగా సాగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో భారత్ ఆటగాళ్లు చాలా మంది ఎడతెరిపి లేని క్రికెట్‌ను ఆడారు. కెప్టెన్ హార్దిక్ పాండ్య, మాజీ సారథి విరాట్ కోహ్లి, సీనియర్లు బుమ్రా, జడేజా, సిరాజ్, చాహల్, కుల్దీప్, అక్షర్ పటేల్ తదితరులు ఐపిఎల్‌లో ఆడారు. ఇలాంటి స్థితిలో చాలా మంది ఆటగాళ్లు అలసిపోయి కనిపిస్తున్నారు. మరోవైపు కనీసం విరామం కూడా లేకుండానే వరల్డ్‌కప్ వంటి మెగా టోర్నమెంట్‌లో తలపడాల్సిన పరిస్థితి జట్టుకు నెలకొంది. దీంతో బంగ్లాదేశ్‌తో జరిగే మ్యాచ్‌ను టీమిండియా తనకు అనుకూలంగా మార్చుకోవాలని భావిస్తోంది. న్యూయార్క్‌లోని వాతావరణానికి అలవాటు పడేందుకు దీన్ని సాధనగా మలచుకోవాలనే పట్టుదలతో ఉంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో భారత్ సమతూకంగా కనిపిస్తోంది. ఐపిఎల్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, యశస్వి జైస్వాల్, శివమ్ దూబె, రవీంద్ర జడేజా, రిషబ్ పంత్, సంజు శాంసన్, అక్షర్ పటేల్, కుల్దీప్, చాహల్ తదితరులు అత్యంత మెరుగైన ప్రదర్శనతో అలరించారు. ఈ మెగా టోర్నమెంట్‌లో కూడా జట్టు వీరిపై భారీ ఆశలు పెట్టుకుంది. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే బ్యాటర్లు, బౌలర్లకు జట్టులో కొదవలేదు. రోహిత్ శర్మ, విరాట్, హార్దిక్, జడేజా వంటి సీనియర్లు ఉండడం జట్టుకు కలిసి వచ్చే అంశంగా చెప్పాలి. రోహిత్, కోహ్లిల అపార అనుభవం ఈ మెగా టోర్నీలో జట్టుకు కీలకంగా మారనుంది. యువ ఆటగాళ్లకు తగు సలహాలు, సూచనలు ఇస్తూ జట్టును ముందుకు నడిపించాల్సిన బాధ్యత వీరిపై నెలకొంది. ఈ వరల్డ్‌కప్‌లో కోహ్లి, రోహిత్‌లకు ఛాన్స్ ఉండదని మొదట్లో అందరూ భావించారు. కానీ అందరి అంచనాలను తారుమారు చేస్తూ రోహిత్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేసి బిసిసిఐ అందరిని ఆశ్చర్యంలో ముంచెత్తింది. శాంసన్, పంత్‌లకు తుది జట్టులో స్థానం కోసం గట్టి పోటీ నెలకొంది. రిషబ్‌తో పోల్చితే ఐపిఎల్‌లో శాంసన్ మెరుగైన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. దీంతో అతనికే తుది జట్టులో ఛాన్స్ లభించడం ఖాయంగా కనిపిస్తోంది. యువ ఆల్‌రౌండర్ శివమ్ దూబె ఈ టోర్నీకి ప్రత్యేక ఆకర్షణగా మారాడు. ఐపిఎల్‌లో దూబె మెరుపులు మెరిపించాడు. ఇదే జోరును వరల్డ్‌కప్‌లోనూ కనబరిచేందుకు సిద్ధమయ్యాడు. జడేజా, అక్షర్ పటేల్, హార్దిక్‌ల రూపంలో టీమిండియా అగ్రశ్రేణి ఆల్‌రౌండర్లు అందుబాటులో ఉన్నారు. బుమ్రా, సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్, చాహల్‌లతో బౌలింగ్ కూడా బాగానే ఉంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది.

### తక్కువ అంచనా వేయలేం..

మరోవైపు బంగ్లాదేశ్‌ను కూడా తక్కువ అంచనా వేయలేం. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో జట్టు సమతూకంగా ఉంది. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే ఆటగాళ్లు జట్టుకు అందుబాటులో ఉన్నారు. కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ షాంటో, సౌమ్య సర్కార్, తంజీద్ హసన్, షకిబ్ అల్ హసన్, మెహదీ హసన్, మహ్మదుల్లా, తస్కిన్ అహ్మద్ వంటి మ్యాచ్ విన్నర్‌లతో బంగ్లాదేశ్ చాలా బలంగా ఉంది. దీంతో ఈ మ్యాచ్‌లో భారత్‌కు గట్టి పోటీ ఎదురయ్యే అవకాశం కనిపిస్తోంది.






# సవాల్ వంటిదే.. రోహిత్ శర్మ




న్యూయార్క్: టీ20 వరల్డ్‌కప్ తమకు సవాల్ వంటిదేనని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ పేర్కొన్నాడు. ఈ మెగా టోర్నమెంట్‌లో విజేతగా నిలవడం అనుకున్నంత తేలికేం కాదన్నాడు. టోర్నీలో పలు అగ్రశ్రేణి జట్లు పడుతున్న నేపథ్యంలో పోరు ఆసక్తికరంగా సాగడం ఖాయమన్నాడు. ఇక తాము చాలా రోజులుగా అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉన్నామన్నాడు. ఇలాంటి స్థితిలో నేరుగా వరల్డ్‌కప్ వంటి పెద్ద టోర్నీలో దిగడం కాస్త ఇబ్బందికర పరిణామమేనన్నాడు. ఇక తాము శనివారం బంగ్లాదేశ్‌తో జరిగే మ్యాచ్‌ను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నామన్నాడు. టోర్నీ ఆరంభానికి ముందు ఇక్కడి పిచ్, వాతావరణ పరిస్థితులకు అలవాటు పడాల్సి ఉంటుందన్నాడు. దీంతో బంగ్లాతో జరిగే వార్మప్ పోరు తమకు చాలా కీలకంగా మారిందన్నాడు. బ్యాటర్లు, బౌలర్లు తమ లయను అందిపుచ్చుకోవడానికి ఈ మ్యాచ్ మంచి వేదిక అనడంలో ఎలాంటి సందేహం లేదన్నాడు. ప్రస్తుతం తమ జట్టు సమతూకంగా ఉందన్నాడు. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే ఆటగాళ్లకు జట్టులో కొదవలేదన్నాడు. ప్రతి ఆటగాడిలో అపార నైపుణ్యం దాగివుందన్నాడు. దీంతో ఈ మెగా టోర్నీలో తాము భారీ ఆశలతో బరిలోకి దిగుతున్నట్టు రోహిత్ వివరించాడు. వరల్డ్‌కప్ నేపథ్యంలో ఐసిసికి ఇచ్చిన ఇంటర్వ్యూలో రోహిత్ పలు విషయాలు వెల్లడించాడు.

# ఇంగ్లండ్‌దే సిరీస్

- చివరి టీ20లోనూ ఓడిన పాక్
- 2-0 తేడాతో సిరీస్ బట్లర్ సేన కైవసం




**లండన్:** పాకిస్థాన్‌తో జరిగిన నాలుగో, చివరి టీ20లో ఇంగ్లండ్ ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో సిరీస్‌ను 2-0తో సొంతం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 19.5 ఓవర్లలో 157 పరుగులకు ఆలౌటైంది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ 15.3 ఓవర్లలోనే కేవలం 3 వికెట్లు మాత్రమే కోల్పోయి విజయాన్ని అందుకుంది. ఓపెనర్లు ఫిలిప్ సాల్ట్, జోస్ బట్లర్‌లు జట్టుకు శుభారంభం అందించారు. ఇద్దరు ఆరంభం నుంచే దూకుడుగా ఆడారు. చెలరేగి ఆడిన ఫిలిప్ సాల్ట్ 24 బంతుల్లోనే ఆరు ఫోర్లు, రెండు సిక్సర్లతో 45 పరుగులు చేశాడు. ఇక కెప్టెన్సీ ఇన్నింగ్స్‌తో అలరించిన జోస్ బట్లర్ 21 బంతుల్లో ఏడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు సాధించాడు. ఓపెనర్లు తొలి వికెట్‌కు 6.2 ఓవర్లలోనే 82 పరుగులు జోడించడం విశేషం. జానీ బెయిర్ స్టో 28 (నాటౌట్), హారి బ్రూక్ 17 (నాటౌట్) తమవంతు పాత్ర పోషించారు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్‌ను తక్కువ స్కోరుకే పరిమితం చేయడంలో ఇంగ్లండ్ బౌలర్లు సఫలమయ్యారు. మార్క్‌వుడ్, ఆదిల్ రషీద్, లివింగ్‌స్టోన్ రెండేసి వికెట్లను పడగొట్టి ప్రత్యర్థి జట్టు ఇన్నింగ్స్‌ను కుప్పకూల్చారు. పాక్ టీమ్‌లో ఓపెనర్లు రిజ్వాన్ (23), బాబర్ ఆజమ్ (36) మెరుపు ఆరంభాన్ని అందించిన ఫలితం లేకుండా పోయింది. మిగతా వారిలో ఉస్మాన్ ఖాన్ (38), ఇఫ్తికార్ అహ్మద్ (21), నసీమ్ షా (16) మాత్రమే రెండంకెల స్కోరును అందుకున్నారు.

## చెస్‌లో ఇషాని నయా చరిత్ర

**హైదరాబాద్ స్పోర్ట్స్:** నగరానికి చెందిన ఐదేళ్ల చెస్ ప్రాడిజీ ఇషాని చక్కిలం కేవలం 9.23 నిమిషాల్లో 104 చెక్‌మేట్ ఇన్ వన్ మూవ్ పజిల్స్‌ను పరిష్కరించి కొత్త ప్రపంచ రికార్డును సృష్టించింది. చెస్ ప్రపంచంలో ఇది అత్యంత అరుదైన అంశంగా నిలిచింది. ఇషాని సాధించిన ఈ రికార్డును వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ అధికారికంగా గుర్తించవలసి ఉంటుంది. హైదరాబాద్‌లోని మై హోమ్ అబ్రా అపార్ట్‌మెంట్స్‌లో ఉండే ఇషాని రాయ్ చెస్ అకాడమీలో శిక్షణ తీసుకుంటుంది.



Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. TELTEL02116